నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com
అక్షరనిజం నగరనిజం
తెలుగు దిన పత్రిక

NN NEWS నగరనిజం

సంపుటి : 12 | సంచిక : 343 | రంగారెడ్డి | ఎడిటర్ : ఏలె. పురుషోత్తం | 2 ఆదివారం,మార్చి,2025 | పేజీలు : 4+ | ₹ 3

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad


## నేడు జరిగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

# కార్యక్రమాలను సభను విజయవంతం చేయండి

**•రేవల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాడల పర్వతాలు**

వనపర్తిజిల్లా: నగర నిజం మార్చి 2 ప్రతినిధి(ఎర్రమందు బాలరాజు) వనపర్తి నియోజకవర్గంలో ఆదివారం రోజున విచ్చేస్తున్న పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయడానికి విచేయుచున్న నల్లమల పుల్లిబిడ్డ,రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి కి స్వాగతం పలుకుతూ అన్ని స్థాయి నాయకులు కార్యకర్తలు సమన్వయంతో భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరని కోరుతున్నాం,ఈ కార్యక్రమాలలో ముఖ్యమంత్రి తో పాటు డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క ,ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఇన్చార్జి మంత్రి దామోదర్ రాజనర్సింహ ,మంత్రులు జూపల్లి కృష్ణారావు ,సీతక్క, ఎంపీ మల్లు రవి ,స్థానిక శాసనసభ్యులు తూడి మేఘరెడ్డీ , రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి గారు,మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ ఒబెదుళ్ళ కొత్వాల్, జగదీశ్వర్ రావు, మరియు ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు కార్పొరేషన్ చైర్మన్లు , జిల్లా సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొని విజయవంతం చేయాలని .వాడల పర్వతాలు రేవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోరారు.









# నేడు ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు

**బందోబస్తు విధుల్లో 1000 మంది పోలీసు సిబ్బంది**
**విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు**
**జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్**



వనపర్తి జిల్లా : నగర నిజం మార్చి -02 ప్రతినిధి (ఎర్రమను బాలరాజు ) ఆదివారం రోజున జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రివర్యులు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి అధికారిక పర్యటనకు పటిష్టమైన భద్రతను ఏర్పాటు చేసినట్లు వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ తెలిపారు.బందోబస్తు విధుల్లో పాల్గొనే అధికారులు, సిబ్బంది ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.ఈ సందర్భంగా వివిధ జిల్లాల నుండి బందోబస్తుకు వచ్చిన అధికారులకు, సిబ్బందికి జిల్లా కేంద్రంలోని నాగవరం ఇందూ గార్డెన్ పంక్షన్ హాలులో వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ పోలీసు అధికారులు పటిష్టమైన బందోబస్తు గురించి దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ.. సీఎం వెంకటేశ్వర స్వామి దేవాలయం, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల , ప్రభుత్వ హాస్పిటల్, కోర్టు కాంప్లెక్స్, ఐటి టవర్స్, జడ్పీహెచ్ఎస్ పాఠశాల మరియు కళాశాల,పెద్దమందడి రోడ్డు వివిధ శంకుస్థాపనలు, మరియు బహిరంగసభ సందర్భంగా ఎక్కడ ఏవిధమైన అవాంఛనీయ

2




# గిరిజన తండాల అభివృద్ధికీ 28.67 కోట్ల నిధులు మంజూరు

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి పంచాయతీరాజ్ -గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్కకి- ఇంచార్జ్ మంత్రివర్యులు దామోదర్ నరసింహ -మంత్రి జూపల్లి కృష్ణ రావు -పార్లమెంటు సభ్యులు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి**



వనపర్తి జిల్లా: నగర నిజం మార్చి 2 ప్రతినిధి (ఎర్రమను బాలరాజు)వనపర్తి నియోజకవర్గంలోని శనివారం నాడు గిరిజన తండాల అభివృద్ధిపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

2



నగరనిజం
అక్షరనిజం నగరనిజం

2 ఆదివారం,మార్చి,2025

## మెయిన్ పేజీ తరువాయి



సంఘటనలు జరిగిన, సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించినా కఠిన చర్యలు తప్పవని ఆయన పోలీసు అధికారులను హెచ్చరించారు.మొత్తం బందోబస్తును 07 సెక్టార్లుగా విభజించడం జరిగిందని వివరించారు.

ఎస్పీలు -04

అడిషనల్ ఎస్పీలు-04 డిఎస్పీలు-08


సిఐలు - 21

ఎస్సైలు - 68

ఏఎస్సైలు, హెడ్ కానిస్టేబుల్స్ - 140 కానిస్టేబుళ్లు -420, మహిళ కానిస్టేబుల్స్- మహిళ హెూంగార్డు- 250 స్పెషల్ పార్టీస్/రోప్ పార్టీస్ -బీడీ టీమ్స్ బిడాగ్ స్క్వాడ్ -సెక్యూరిటీ వింగ్, మఫ్టీ పార్టీలు పోలీసు సిబ్బంది మొత్తం 1000 మంది పోలీసులతో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశామని ఎస్పీ గారు తెలిపారు.1. రేపు ఉదయం 8:00 గంటలకు పోలీసుఅధికారులు, సిబ్బంది నీట్ యూనిఫామ్ లో కేటాయించబడిన డ్యూటీలో హాజరుగా ఉండాలని సూచించారు.2,వివిధ డిపార్ట్మెంట్లకు సంబంధించిన అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొంటున్న నందున అందరితో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని సిబ్బందికి, అధికారులకు సూచించారు. 3. అధికారులందరికీ కమ్యూనికేషన్ సెట్లు ఇవ్వడం జరుగుతుందని ప్రతి ఒక్కరు జాగ్రత్తగా విధులు నిర్వహించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని సూచించారు. 4. డ్యూటీలో ఉన్న అధికారులు సిబ్బంది ఎంతో క్రమశిక్షణతో డ్యూటీ చెయ్యాలని వారి డ్యూటీ ఉన్న ప్రదేశం చుట్టుపక్కల గమనిస్తూ అలర్ట్ గా ఉండాలని తెలిపినారు. 5. ట్రాఫిక్ అండ్ పార్కింగ్ డ్యూటీలో ఉన్న అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండి డ్యూటీలు చేయాలని ఎలాంటి ట్రాఫిక్ జామ్ కాకుండా వెంటనే వాహనాలను ఒక క్రమపద్ధతిలో పెట్టించాలని రోడ్ పైన వాహనాలు నిలపకుండా చూడాలని సూచించారు.6. సీఎం వెళ్లే మార్గంలో ఎలాంటి వాహనాలు నిలుపకుండా డ్యూటీలో ఉన్న అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండి చూసుకోవాలి.7. వివిధ డిపార్ట్మెంట్ అధికారులతో సమన్వయంతో కలిసి విధులు నిర్వహించాలని అధికారులకు సిబ్బందికి సూచించారు.విఐపీలు ప్రజాప్రతినిధులు, కార్యకర్తల పార్కింగ్ ప్రదేశాలు,1.పార్కింగ్ - బహిరంగ సభకు వచ్చే విఐపిలకు ప్రజాప్రతినిధులకు పబ్లిక్ పబ్లిక్ ఆర్టీసీ బస్సు డిపో మరియు ఓల్డ్ మార్కెట్ యార్డ్ లో పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేయడమైనది ఈ సమావేశంలో వనపర్తి డిసిఆర్బి డిఎస్పీ , ఉమామహేశ్వరరావు వనపర్తి డిఎస్పి, వెంకటేశ్వరరావు, వనపర్తి సిఐ, కృష్ణ,కొత్తకోట సిఐ, రాంబాబు, ఆత్మకూరు సిఐ, శివకుమార్ వివిధ జిల్లాల డీఎస్పీలు, సిఐలు, ఎస్ఐలు, మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మెయిన్ పేజీ తరువాయి

సారించిందని ఈ క్రమంలో గిరిజన తండాలకు రవాణా సౌకర్యాలను మెరుగుపరిచేందుకు 28.67 కోట్ల నిధులు మంజూరు చేస్తూ జీవోలు జారీ చేసిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు దీంతో ఏళ్ల తరబడి సరైన రవాణా సౌకర్యాలకు నోచుకుని గిరిజన తండాలన్నింటికీ రోడ్డు రవాణా సౌకర్యాన్ని మెరుగుపరుచుకోవచ్చునని ఎమ్మెల్యే పేర్కొన్నారు ,గతంలో ఇందిరమ్మ రాజ్యంలో ఏర్పాటు చేసిన రోడ్లే ఇప్పటికి గిరిజన తండాలో ఉన్నాయని.మళ్ళీ ఇందిరమ్మ రాజ్యంలోనే గిరిజన తండాల రోడ్ల కు మహార్దశ వచ్చిందన్నారు తండాలలోని గిరిజన సామూహిక భవనాల పటిష్టత, పాఠశాలల పటిష్టత, పంచాయతీ భవనాల ప్రహరీ గోడలు కొన్ని లాంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టుకోవచ్చునని మరియు నియోజకవర్గ గిరిజన తండాలకు అభివృద్ధికి సహకరించి నిధులు మంజూరు చేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కి వివిధ మిత్రులకు ప్రత్యేక కృతజ్ఞలు తెలియచేయడం జరిగింది.


GOVERNMENT OF TELANGANA
ABSTRACT

Special Development Fund – 2024-25 – According administrative sanction for an amount of Rs.100.00 lakh, under the Scheme Special Development Fund for Welfare and Development Activities towards taking up of developmental works at Sri Venkateshwara Swamy Temple, Wanaparthy Town & District – Orders – Issued.

PLANNING (VI) DEPARTMENT

G.O.Rt.No.53 Dated:01-03-2025
Read:

CMO Note No.39/PSCM/2025, Dt:27.02.2025 from Principal Secretary to C.M. along with Sri Megha Reddy Tudi, Hon'ble MLA, Wanaparthy Assembly Constituency, Lr.No.13/MLA-WNP/CM/2025, dated.24.02.2025.

ORDER

In the reference read above, it is directed to sanction an amount of Rs.100.00 lakh, under Special Development Fund (SDF), towards taking up of developmental works at Sri Venkateshwara Swamy Temple, Wanaparthy Town & District, as requested by Sri Megha Reddy Tudi, Hon'ble MLA, Wanaparthy Assembly Constituency.

2. Government after careful examination, hereby accord administrative sanction for an amount of Rs.100.00 lakh, under Special Development Fund (SDF) 2024-25, towards taking up of developmental works at Sri Venkateshwara Swamy Temple, Wanaparthy Town & District.

3. The District Collector, Wanaparthy shall obtain the list of developmental works and furnish the same to the Government for taking necessary action and ground the works after receipt of the line estimates and technical sanctions not exceeding the amount sanctioned, duly approved by the competent authority and ensure that the works now sanctioned are not taken up previously under any other scheme. The works shall be executed by the respective departments strictly following the departmental guidelines in vogue.

(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF TELANGANA)

SANDEEP KUMAR SULTANIA
PRINCIPAL SECRETARY TO GOVERNMENT (FAC)

To
The District Collector, Wanaparthy.
The Chief Planning Officer, Wanaparthy District.
Copy to
The Accountant General, Telangana, Hyderabad.
The Principal Secretary to Hon'ble C.M.
The OSD to the Hon'ble Dy.CM (Finance, Planning & Energy).
The PS to Principal Secretary to Government Planning Department.
SF.

//FORWARDED BY ORDER//



# నేడు వనపర్తి సీఎం పర్యటన పటిష్టంగా బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన జోగులాంబ జోన్-7 డిఐజి ఎల్ ఎస్, చౌహాన్ ఐపిఎస్

### జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్





వనపర్తి జిల్లా: నగర నిజం ఫిబ్రవరి వనపర్తి మార్చి-01 ప్రతినిధి (ఎర్రమను బాలరాజు )వనపర్తి జిల్లాలో ఆదివారం రోజున తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా శనివారం రోజున జోగులాంబ జూన్-7 డిఐజి ఎల్ ఎస్, చౌహాన్ ఐపిఎస్, జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ తో కలిసి ముందస్తు బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించి పలు సూచనలు చేశారు ,వనపర్తి జిల్లాలో ఆదివారం రోజున పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడానికి విచ్చేస్తున్న సందర్భంగా సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ముందుగా పాలిటెక్నిక్ కళాశాల హెలిప్యాడ్ నుండి జెడ్పిహెచ్ఎస్ బాలుర ఉన్నత పాఠశాల వరకు వరకు రూట్ బందోబస్తుని పరిశీలించారు. విఐపి కాన్వాయ్ వెళ్లే సమయంలో ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా రోడ్ ఓపెనింగ్ పార్టీ బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. (బహిరంగ సభకు) పబ్లిక్ మీటింగ్ కు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పబ్లిక్ మీటింగ్ వచ్చే వారికీ వనపర్తి ఆర్టిసి బస్ డిపోలో పార్కింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని పబ్లిక్ మీటింగ్కు వచ్చే వారు తమకు కేటాయించిన ప్రదేశాలలో మాత్రమే పార్కింగ్ చేయాలని తెలిపారు. ప్రజలు అత్యవసర సమయంలో ఎలాంటి ఇబ్బందులు ఉన్నా వెంటనే డయల్100 కి ఫోన్ చేసి పోలీసువారికి సమాచారం ఇవ్వాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వనపర్తి సీఐ, కృష్ణ పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# బిసి పొలిటికల్ జెఎసి మహిళా విభాగం జిల్లా కన్వీనరుగా స్వప్న యాదవ్

### నియామక పత్రాన్ని అందజేస్తున్న బీసీ పొలిటికల్ జేఏసీ చైర్మన్ రాచాలు యుగంధర్ గౌడ్



వనపర్తి జిల్లా: నగర నిజం: మార్చి :2 ప్రతినిధి (ఎర్రమను బాలరాజు)బిసి పొలిటికల్ జెఎసి మహిళా విభాగం వనపర్తి జిల్లా కన్వీనరుగా మదనపూర్ మండలం గోపన్ పేట గ్రామానికి చెందిన స్వప్న యాదవ్ శనివారం నాడు నియమిస్తూ రాష్ట్ర చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ గారు ఉత్తర్వులు జారీ చేశారు.ఈమేరకు వనపర్తి జిల్లా కేంద్రంలోని నిర్వహించిన బీసీ పొలిటికల్ జెఎసి జిల్లా సమావేశంలో ఆమెకు నియామక పత్రం అందజేశారు.ఈ సందర్భంగా రాచాల మాట్లాడుతూ జిల్లాలోని అన్ని మండలాల్లో కమిటీలు వేసి, మహిళలను చైతన్యం చేసి బీసీ రాజ్యాధికారమే లక్ష్యంగా పోరాటం చేయాలని సూచించారు.నాపై నమ్మకముంచి జిల్లా బాధ్యత అప్పజెప్పిన స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ గారికి ఈ సందర్భంగా ఆమె కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఎసి వనపర్తి జిల్లా అధ్యక్షుడు వనం తిరుపతయ్య యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు గూడూషా, జిల్లా కార్యదర్శి బత్తుల జితేందర్ గౌడ్, మదనాపూర్ మండల అధ్యక్షుడు మహేందర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎల్బీసీ సొరంగ ప్రమాదం విషాదాంతం

8 మందిలో నలుగురి మృతదేహాల ఆనవాళ్లు గుర్తింపు

మరో 4 మృతదేహాల ఆచూకీ కోసం కొనసాగుతున్న రెస్క్యూ ఆపరేషన్

నీటి ఊట, బురద వల్ల సవాలుగా మారిన మృతదేహాల వెలికితీత

ఘటనా స్థలాన్ని సందర్శించిన మంత్రులు ఉత్తమ్, జూపల్లి

నాగర్‌కర్నూల్, శ్రీశైలం ఎడమగట్టు సొరంగం(ఎస్ఎల్బీసీ) టన్నెల్ ప్రమాదం విషాదాంతమైంది. ఉపా ధి కోసం పొట్ట చేతపట్టుకుని వలస వచ్చిన పొరుగు రాష్ట్రాల కార్మికులు టన్నెల్ ప్రమాదంలో బురదలో కూరుకుపోయి మరణిం చారు. టన్నెల్‌లోని బురద మట్టిలో గల్లంతైన వారి మృతదేహాల ఆనవాళ్లను రెస్క్యూ టీం శనివారం గుర్తించింది.దీంతో మంత్రు లు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు, సీఎస్ శాంతికుమారి, స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్ కుమార్‌లు ఘటనా స్థలానికి చేరుకున్నారు. అక్కడి రెస్క్యూ టీంతో సమావేశ మై.. మృతదేహాలను వెలికి తీసేందుకు ఉన్న అవకాశాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం జూపల్లి మీడియాతో మాట్లాడారు. అత్యంత క్లిష్టమైన పరిస్థితుల్లోనూ సహాయక బృందాలు కఠోరంగా శ్రమిస్తున్నట్టు తెలిపారు.

# అక్రమ తవ్వకాలపై ఉక్కుపాదం

### ఇసుక అక్రమ రవాణాను అడ్డుకుంటేనే ఆదాయం
### ప్రభుత్వ పనులకు టీజీఎండీసీ నుంచే సరఫరా
### హైదరాబాద్ నగరానికి మూడు వైపులా ఇసుక స్టాక్ పాయింట్లు
### మైనర్ మినరల్స్ బ్లాక్‌ల వేలానికి టెండర్లు పిలవాలి
### కొచ్చి విమానాశ్రయం తరహాలో వరంగల్ ఎయిర్‌పోర్టు
### గనులు, ఎయిర్‌పోర్టు, కార్మిక శాఖల సమీక్షలో సీఎం రేవంత్



హైదరాబాద్, మార్చి 1 (నగరనిజం): కఠిన చర్యలతోనే అక్రమాలను అడ్డుకోగలమని, తద్వారా ప్రభుత్వానికి ఆదాయం పెంచగలమని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఇసుకతో పాటు ఇతర ఖనిజాల అక్రమ తవ్వకాలు, సరఫరాపై ఉక్కుపాదం మోపాలని ఆదేశించారు. శనివారం గనుల శాఖపై సీఎం సమీక్ష నిర్వహించారు.గత నెల రోజులుగా తీసుకున్న చర్యలతో ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట పడిన విధానాన్ని, పెరిగిన ఆదాయాన్ని మైనింగ్ అధికారులు సీఎంకు వివరించారు. క్వారీల్లో తవ్వకాలు, రవాణా, వినియోగదారులకు తక్కువ ధరకు ఇసుక సరఫరాపై సీఎం కీలక సూచనలు చేశారు.ప్రభుత్వంలోని నీటి పారుదల, ఆర్అండ్‌బీ, పంచాయతీరాజ్‌తో పాటు వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో చేపట్టే పనులకు టీజీఎండీసీ నుంచే ఇసుక సరఫరా చేసేలా చూడాలని సీఎం సూచించారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న మైనర్ ఖనిజాల బ్లాక్‌ల వేలానికి వెంటనే టెండర్లు పిలవాలని ఆదేశించారు. గనుల శాఖ పరిధిలోని వివిధ ఖనిజాల క్వారీలకు గతంలో విధించిన జరిమానాలు, వాటి వసూళ్లపైనా సీఎం అధికారులను ప్ర శ్నించారు. ఇందుకు సంబంధించిన విధానపరమైన నిర్ణయం త్వరగా తీసుకొని సమ స్యను పరిష్కరించాలని ఆదేశించారు. పెద్ద మొత్తంలో నిర్మాణాలు చేపట్టే నిర్మాణరంగ సంస్థలకు అవసరమైన ఇసుకను టీజీఎండీసీ ద్వారానే సరఫరా చేయాలన్నారు.తక్కు వ ధరకు ప్రభుత్వమే ఇసుక సరఫరా చేస్తే వినియోగదారులు అక్రమార్కులను సంప్రదించరని చెప్పా రు. హైదరాబాద్ నగరంతో పాటు సమీప ప్రాంతాల్లోనే ఇసుక వినియోగం ఎక్కువగా జరుగుతోందని సీఎం పేర్కొన్నారు. తక్కువ మొత్తంలో ఇసుక అవసరమైన వారు కొనుగోలు చేసేలా నగరానికి మూడు వైపులా ఇసుక స్టాక్ పాయింట్లు సాధ్యమైనంత త్వరగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

# ఉప ఎన్నిక ఎప్పుడు వచ్చినా రాజేంద్రనగర్ గడ్డపై గులాబీ జెండా ఎగరేస్తా- పట్లోళ్ల కార్తీక్ రెడ్డి

### శంషాబాద్ లోని బీఆర్ఎస్ జిల్లా కేంద్ర కార్యాలయం వద్ద ఘనంగా కార్తీక్ రెడ్డి జన్మదిన వేడుకలు
### మెగా రక్తదాన శిబిరం నిర్వహించిన గులాబీ శ్రేణులు
### వేలాదిమంది అభిమానుల సమక్షంలో జన్మదిన వేడుకలు జరుపుకున్న కార్తీక్ రెడ్డి
### వెండికొండలో ప్రత్యేక పూజలు నిర్వహించిన యువనేత కార్తీక్ రెడ్డి






రాజేంద్రనగర్, మార్చి 1(నగరనిజం ప్రతినిధి):ఉప ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సరే రాజేంద్రనగర్ గడ్డపై గులాబీ జెండా ఎగరేస్తానని ఆ పార్టీ రంగారెడ్డి జిల్లా యువ నేత, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి తనయుడు పట్లోళ్ల కార్తీక్ రెడ్డి విశ్వాసం ప్రకటించారు. మరోవైపు రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కేసీఆర్ మరోసారి ముఖ్యమంత్రి కావడం ఖాయమని ఆయన జోస్యం చెప్పారు. శనివారం నాడు రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని బీఆర్ఎస్ జిల్లా కేంద్ర కార్యాలయం వద్ద పట్లోళ్ల కార్తీక్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. రాజేంద్రనగర్, మహేశ్వరం అసెంబ్లీ నియోజకవర్గాల తో పాటు జిల్లా నలుమూల నుండి తరలివచ్చిన వేలాదిమంది గులాబీ శ్రేణుల సమక్షంలో జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు పట్లోళ్ల కార్తీక్ రెడ్డి. ఈ సందర్భంగా కార్తీక్ రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. భారీ గజమాల ను క్రేన్ సాయంతో తీసుకొచ్చిన గులాబీ శ్రేణులు.... కార్తీక్ రెడ్డి మెడలో వేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన పట్లోళ్ల కార్తీక్ రెడ్డి.... రాష్ట్రంలో ఉప ఎన్నికలు రావడం తథ్యమన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కేసీఆర్ మరోసారి ముఖ్యమంత్రి కావడం ఖాయమని ఆయన జోస్యం చెప్పారు. ఏడాది కాంగ్రెస్ పాలనతో ప్రజలు విసికెత్తిపోయారని, ఎన్నికలు ఎప్పుడు వస్తాయని ప్రజలు ఎదురు చూస్తున్నారని అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజలకు విశ్వాసం పోయిందని, దీని కారణంగా కాంగ్రెస్ పార్టీ సహా ఇతర పార్టీలకు చెందిన నేతలు గులాబీ పార్టీలో చేరేందుకు ముందుకు వస్తున్నారని పట్లోళ్ల కార్తీక్ రెడ్డి వివరించారు. ఈ తరుణం లో ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సరే కేసీఆర్ సారథ్యంలో గులాబీ పార్టీ భారీ విజయం సాధించడం ఖాయమన్నారు.

### రాజేంద్రనగర్ గడ్డపై గులాబీ జెండా ఎగరేస్తా - కార్తీక్ రెడ్డి

రాజేంద్రనగర్ అసెంబ్లీ నియోజకవర్గానికి ఉప ఎన్నిక ఎప్పుడు వచ్చినా సరే బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసి గులాబీ జెండాను ఎగరేస్తానని ఆయన ధీమా వ్యక్తం చేశారు. తన జన్మదిన వేడుకలను పురస్కరించుకొని కొండంత అభిమానాన్ని చూపిన పార్టీ శ్రేణులు, అభిమానులకు కార్తీక్ రెడ్డి కృతజ్ఞతలు చెప్పారు. రక్తదానం చేసిన కార్యకర్తలకు ఆయన సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ మాజీ ఎంపీపీ ఏనుగు మురళీధర్ రెడ్డి, దిద్యాల జయమ్మ శ్రీనివాస్, టిఆర్ఎస్ శంషాబాద్ మండల అధ్యక్షుడు మంచర్ల మోహన్ రావు,మల్కారం సింగిల్ విండో చైర్మన్, డిసిసిబి డైరెక్టర్ బురుకుంట సతీష్,బీఆర్ఎస్ సీనియర్ నేతలు రాజశేఖర్ రెడ్డి, రూపా రెడ్డి (మణికొండ మహిళా నేత),మంచర్ల శ్రీనివాస్(నార్సింగి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్), చిన్న గండు రాజేందర్, కే శంకర్ రెడ్డి, కె చక్రధర్ రెడ్డి,కొనమొల్ల శ్రీనివాస్, యుగంధర్ రెడ్డి అలియాస్ చిన్న, గుంటి చరణ్, చిన్నగండు భాస్కర్, మంచర్ల హరికృష్ణ, ఆర్. కే.రమేష్, వెంకట్ రెడ్డి, పోతుగంటి జగ్గయ్య, వీరమల్లు హనుమంతు ముదిరాజ్, రాఘవేందర్ రెడ్డి, రాము యాదవ్ తో పాటు రాజేంద్రనగర్, మహేశ్వరం, చేవెళ్ల నియోజకవర్గాలకు చెందిన బీఆర్ఎస్ నేతలు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





# వేసవిలో తాగునీటి అవసరాల కోసం 0.6 టీఎంసీలు విడుదల

నిజామాబాద్, మార్చి 1 (నగరనిజం ప్రతినిది): వేసవి లో ప్రజల తాగునీటి అవసరాలను తీర్చేందుకు మహారాష్ట్రలోని నాందేడ్ జిల్లాలో గోదావరి నదిపై నిర్మించిన బాబ్లీ ప్రాజెక్ట్ 14 గేట్లను అధికారులు శనివారం ఎత్తి, 0.6 నీటిని విడదుల చేశారు. ఈ కార్యక్రమానికి తెలంగాణలోని ఇరిగేషన్ అధికారు లు హాజరయ్యారు. 2013లో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం కేంద్ర జలవనరుల సంఘం ఒప్పందం మేరకు ఏటా జూలై 1వ తేదిన ఈ గేట్లను తెరు స్తారు. ఆ తర్వాత 120 రోజుల పాటు ఈ గేట్లు తెరిచి ఉంటాయి. తిరిగి అక్టోబర్ 29న మూసివేస్తారు. గేట్ల ఎత్తివేతతో నిజామాబాద్, నిర్మల్ జిల్లా బాసర మీదుగా నీరు తెలంగాణ రాష్ట్రంలోకి ప్రవేశించి దిగువన ఉన్న శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ వైపు ప్రవహి స్తుంది. గేట్లు ఎత్తివేయడంతో రైతులు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ పవన్‌చంద్ర నది పరివాహక ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేశారు.

# మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవం



(హావేళ్ళి ఘణపూర్ మండలం/మెదక్ నగర నిజం ప్రతినిధి) మార్చి 01:. మెదక్ జిల్లా హావేళ్ళి ఘణపూర్ మండల కేంద్రంలో శనివారం రోజు ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో అసువులు బాసిన అమరవీరులకు హావేళ్ళి ఘణపూర్ మండల కేంద్రంలో ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమం ఎమ్మార్పీఎస్ మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లిశెట్టి రవి మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ మెదక్ జిల్లా కార్యనిర్వహక అధ్యక్షులు అస్త్రగల బాలరాజ్ మాదిగ పాల్గొని ప్రసంగించారు. ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో జాతి ఆత్మగౌరవాన్ని చాటిచెప్పి ఉమ్మడి రిజర్వేషన్ల వల్ల మాదిగ మాదిగ ఉపకులాలకు తీవ్ర అన్యాయం జరిగిందని అన్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ గారి నాయకత్వంలో ముప్పై ఏళ్ళుగా కొనసాగుతున్న ఎమ్మార్పీఎస్ ఉద్యమకారులు ప్రభుత్వాల కుట్రలను ఎదురుకొంటూ అధికార ప్రభుత్వాలు అవలంభిస్తున్న మాదిగ వ్యతిరేక చర్యలను ఎండగడ్తూ జరిగిన పోరాటంలో ఎందరో మాదిగ ఉద్యమ కారులు అమరులయ్యాంద్రన్నారు. అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ వారి ఆశయ సాధనకోసం ముందుకు సాగుతామన్నారు. ప్రస్తుత ప్రభుత్వం మాదిగ, మాదిగ ఉపకులాల ఆకాంక్షను గౌరవించాలని ఎస్సీలను ఏబిసిడి వర్గీకరణచేసి మాదిగలకు, ఉపకులాలకు న్యాయం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ హావేళ్ళి ఘణపూర్ మండలం కన్వీనర్ మాద్గి సంజీవ్ మాదిగ, ఎంఎస్ఎఫ్ నాయకులు కందరం రాజు మాదిగ,సంపత్ మాదిగ,సాయిలు మాదిగ మరియు ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు.

# భాగ్యరథి డిగ్రీ ఫెస్ట్ 2025 కార్యక్రమం





కుత్బుల్లాపూర్, మార్చి1,(నగరనిజం): గాంధీనగర్‌లోని ఎన్ ఆర్ ఫంక్షన్ హాల్లో, శనివారం భాగ్యరథి డిగ్రీ కాలేజ్ ప్రథమ, ద్వితీయ, తృతీయ సంవత్సరం విద్యార్థుల ఆధ్వర్యంలో భాగ్యరథి ఫెస్ట్ 2025 ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాన్ని ప్రముఖులు దీప ప్రజా ్వలనంతో ప్రారంభించి, విద్యార్థులకు ప్రోత్సాహకరమైన ప్రసంగాలు చేశారు. అనంతరంభాగ్యరథి డిగ్రీ కాలేజ్ అధినేత వెంకట్ రెడ్డి విద్యార్థులను ఉత్సాహపరిచేలా ప్రసంగించగా, రామకృష్ణ (కుచిపూడి), రమేశ్ బాబు, ప్రిన్సిపాల్ గోవింద్ రెడ్డి, మరియు డైరెక్టర్ నల్ల జై శంకర్ గౌడ్ ప్రత్యేకంగా మాట్లాడారు.విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, సి బి సి ఎస్ గ్రేడింగ్‌లో 10/10 సాధించిన విద్యార్థులకు విశేష ప్రోత్సాహం అందించనున్నట్లు నిర్వాహకులు ప్రకటించారు. విజేత విద్యార్థి తన తల్లిదండ్రులతో కలిసి భారత్‌లో ఏ ప్రాంతానికైనా మూడు విమాన టిక్కెట్లు పొందుతారు. అంతేకాక, వసతి మరియు ఆహారం ఖర్చులను కూడా కళాశాల యాజమాన్యం భరించనుంది.ఏప్రిల్/మే నెలల్లో జరిగే IIసెమిస్టర్, IV సెమిస్టర్, VI సెమిస్టర్ పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు ధైర్యాన్ని నింపుతూ, సమాజంలో నిలదొక్కుకునేలా ప్రోత్సహించారు. ఈ వేడుకలో సాంస్కృతిక కార్యక్రమాలు అత్యంత ఉత్సాహభరితంగా సాగి, హాజరైన వారిని అలరించాయి.ఈ కార్యక్రమాన్ని ప్రతిస్థాయిలో విజయవంతం చేసిన భాగ్యరథి డిగ్రీ కాలేజ్ యాజమాన్యం, ఫ్యాకల్టీ, మరియు విద్యార్థులను అభినందిస్తూ, వారు మరింత ఎత్తుకు చేరాలని కోరుకుంటున్నాం.

# విద్యార్థులకు వాటర్ బాటిల్, బ్యాగులు పంపిణీ







నారాయణపేట, మార్చి1,( నగర నిజం):ఐలెన్సిస్ సంస్థ ఆధ్వర్యంలో ఉడుమలగిద్ద,సజనాపూర్ గ్రామాలలో విద్యార్థులకు బ్యాగ్స్,వాటర్ బాటిల్,నోట్ పుస్తకాల పంపిణిచేశారు. ఈ సందర్భంగా సంస్థ కో ఆర్డినేటర్ మనోహర్,యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు రఘుపాల్ మాట్లాడుతూ ఐలెన్సిస్ కార్పోరేట్ సంస్థ వెనుకబడ్డ గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులకు చేయూత నివ్వాలనే ఆలోచనతో విద్యారంగంలో పేద విద్యార్థులు రాణించాలని,వారి తల్లితండ్రులకు ఆర్థిక భారం తగ్గించాలనే ఉద్దేశ్యంతో ఈ ప్రయత్నంకు పూనుకున్నారన్నారు. విద్యార్థుల తల్లి తండ్రులు పిల్లల చదువుకు ఆటంకం కారదన్నారు పిల్లలను బడి మాన్పించి కూలి పనులకు పంపి వారి జీవితాలు నాశనం చేయొద్దని అన్నారు.పిల్లలకు ప్రభుత్వ బడులల్లోనే చదువుతోపాటు క్రమశిక్షణ , మంచి విలువలు నేర్పబడుతాయని అన్నారు .కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు దీక్షిత,సుబ్రమణ్యం,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్ ,సజనపూర్ మాజీ సర్పంచ్ కనకప్ప,షేర్ ఖాన్ డైఫీ నాయకులు హన్మంతు, భీంశప్ప,నర్షిములు,మల్లేష్, తాయప్ప,దామోదర్,తో పాటు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పదవి విరమణ పొందిన ఏఎస్సై కతలప్పని సన్మానించిన జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్

## పదవీ విరమణ పొందిన పోలీసుఅధికారి సేవలకు అభినందన



నారాయణపేట, మార్చి 1, ( నగరనిజం): పోలీస్ శాఖలోఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో వివిధ పోలీస్‌స్టేషన్లలో కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుల్, ఎస్సైగా 35 సంవత్సరాల పాటు విధులు నిర్వర్తించి ఫిబ్రవరి-28వ తేదిన పదవీ విరమణ పొందిన కృష్ణ పోలీస్ స్టేషన్ ఏఎస్సై కథలప్ప గారిని శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ శాలువ,పూలమాలలతో ఘనంగా సత్కరించి జ్ఞాపిక అందించి వారి సేవలను అభినందించారు .ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ.. పదవీ విరమణ సమయంలో ప్రతి ఉద్యోగికి సంతోషం, బాధ రెండూ ఉంటాయన్నారు. పదవీ విరమణ తర్వాత ఒక కొత్త జీవితం మొదలవుతుందని,పదవీ విరమణ తర్వాత ఖాళీగా ఉంటే నిరుత్సాహం ఏర్పడుతుందని అలా కాకుండా సంతోషంగా కుటుంబ సభ్యులతో గడుపుతూ సమాజ సేవ చేస్తూ పోలీస్ శాఖ ప్రతిష్ట పెంచే విధంగా చూడాలని తెలిపారు. పోలీస్ శాఖ మీకు ఎల్లవేళలా అండగా ఉంటదని ఎస్పీ గారు హామీ ఇచ్చారు.ప్రతి ఒక్కరికీ ఉద్యోగ విరమణ తప్పదని అయితే అదే సమయంలో ఉద్యోగం చేస్తూనే తమ కుటుంబాలను సంతోషంగా ఉండేలా చేసుకున్న పోలీసు అధికారులు ఉద్యోగ విరమణ తర్వాత మరింత చురుకుగా జీవన విధానాన్ని మలచుకోవాలన్నారు. ఏ రంగంలోనైనా కష్టపడి పని చేసినప్పుడే అందుకు తగిన గుర్తింపుతో పాటు ఉన్నత స్థానాలకు చేరుకోగలమన్నారు. పోలీస్ ఉద్యోగం ద్వారా ఎన్నో రకాల త్యాగాలతో పాటు కుటుంబాలకు దూరంగా ఉంటూ ప్రజలకు సేవలందించడం గర్వకారణమన్నారు. న్యాయం కోసం ఎదురు చూసే బాధితులకు అండగా నిలిచే అవకాశం పోలీసు ఉద్యోగం ద్వారా లభిస్తుందని, పోలీస్ ఉద్యోగం ఎంతో ఉన్నతమైనదని చెప్పారు.పదవీ విరమణ అనంతరం ప్రభుత్వం నుంచి వారికి చెందాల్సిన జీపీఫ్ , ఇన్స్యూరెన్స్, భద్రత సాంక్షన్ బిల్స్ త్వరగా వచ్చేలా చూడాలని వారికి రావాల్సిన బెనిఫిట్స్ ను త్వరగా అందేలా చూడాలని సెక్షన్ అధికారులను ఆదేశించారు.ఈ పదవీ విరమణ కార్యక్రమంలో కథలప భార్య చంద్రకళ, కొడుకులు ప్రవీణ్ కుమార్, ప్రశాంత్ కుమార్, వారి కుటుంబ సభ్యులు జిల్లా పోలీస్ కార్యాలయం సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# విద్యార్థులు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## షి టీమ్ పోలీసులు
## జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు




నారాయణ పేట మార్చి 1,( నగర నిజం):శనివారం మధ్యాహ్నం నారాయణపేట జిల్లా కేంద్రంలోని బ్రిలియంట్ గ్రామర్ హై స్కూల్లో షి టీమ్ పోలీసులు విద్యార్థులకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్, ర్యాగింగ్ ఈవ్ టీజింగ్, చదువుపై శ్రద్ధ, గోల్ సెట్టింగ్, క్రమశిక్షణ, టైం మేనేజ్మెంట్, అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని మొదలగు విషయాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీం పోలీసులు చెన్నయ్య, బాలరాజు మాట్లాడుతూ.... విద్యార్థులు చదువుపై దృష్టి సారించి బాగా చదువుకోవాలని, చిన్నప్పటినుండి ఒక గోల్ ఏర్పాటు చేసుకొని దానికి అనుగుణంగానే కష్టపడి బాగా చదవాలని క్లాసులో విద్యార్థుల మధ్య చదువులో పోటీ తత్వం కలిగి ఉండాలని, మంచి క్రమశిక్షణ కలిగి ఉండాలని సూచించారు. ఎవరైనా విద్యార్థినీలను వేధిస్తే షి టీమ్ 87126 70398 కాల్ చేసి ధైర్యంగా తెలపాలని చెప్పారు. విద్యార్థులు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఇంటి నుండి స్కూల్ కి వచ్చే పై సమయంలో ఎవరైనా వేధించిన, ఎవరి పైన అయినా అనుమానం ఉంటే వెంటనే పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని అలాగే సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సైబర్ నేరాలకు గురైతే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో షీ టీం పోలీసులు, ప్రిన్సిపల్ రాదా, ఉపాధ్యాయులు రవి కుమార్, సుజాత, మణికంఠ, విద్యార్థులు మొదలగు వారు పాల్గొన్నారు.

# నీటి స్ప్రింకర్ల పంపిణీ



నారాయణపేట మార్చి 1,( నగర నిజం):నారాయణపేట జిల్లాలోని కోయిలకొండ మండలంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంచే ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి ఆదేశానుసారం అందించిన వివిధ గ్రామాల ప్రజలకు రైతులు స్ప్రింకర్ల ద్వారా నీటిని అందించి పంటలను పంటలను పండించడానికి అనువుగా ఉండే నీటి స్ప్రింకర్లను ఈరోజు అనంతపురం గ్రామంలో మండల కాంగ్రెస్ నాయకుల చేత ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జీన్గరి రవీందర్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విద్యా సాగర్ గౌడ్, సత్యపాల్ రెడ్డి,రాఘవేందర్ రెడ్డి,శేఖర్,పరమేశ్వర్ రెడ్డి,హార్టికల్చర్ అధికారి స్వప్న, గ్రామ ప్రజలు లక్ష్మయ్య, రామకృష్ణ, కేశవులు, రాములు,మహిళలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పదవి విరమణ పొందిన కె.శేఖరా చారి ఎస్ఏ కి సన్మానం

## ఘనంగా సన్మానించిన ఉపాధ్యాయులు, విద్యార్థులు



వనపర్తి జిల్లా: నగర నిజం మార్చి 2 ప్రతినిధి (ఎర్రమందు బాలరాజు)వనపర్తి జిల్లా, పెద్దమందడి మండలం, వెలటూరు జిల్లా ప్రజా పరిషత్ హై స్కూల్ లో ఇంగ్లీష్ టీచర్ కె.శేఖరా చారి స్కూల్ అసిస్టెంట్ (ఇంగ్లీష్) శనివారం రోజున పదవి విరమణ చేయుచున్న సందర్భంగా స్థానిక పాఠశాల హెడ్మాస్టర్ ఆనంది విష్ణు అధ్యక్షతన వహించి, విద్యార్థులు, ఉపాధ్యాయులు, మరియు, కుటుంబ సభ్యుల సమక్షంలో ఈ సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ ఇట్టి కార్యక్రమానికి డిసిఇబి చైర్మన్ చంద్రశేఖర్ జి హెచ్ ఎం. మోజర్ల, మద్దిగట్ల హెచ్ఎం. వర ప్రసాద్ రావు జిహెచ్ఎం హాజరు కావడం జరిగింది. సందర్భంగా జిహెచ్ఎం బాణం విష్ణు మాట్లాడుతూ, ఈరోజు(శనివారం) జెడ్ పి పి హెచ్ ఎస్ లో, ఇంగ్లీష్ ఉపాధ్యాయుడు కె.శేఖరా చారి పదవి విరమణ చేయుచున్న సందర్భంగా . కుటుంబ సభ్యులతో, బంధుమిత్రులతో, శ్రేయోభిలాషులతో, కలిసిమెలిసి ఆనందంగా ఉండాలని, ఆయురారోగ్యాలతో, ఐశ్వర్యాలను పొందాలని అన్నారు. ఉపాధ్యాయ వృత్తిలో వివిధ ప్రాంతాల్లో, వివిధ హోదాల్లో, విధులు నిర్వహిస్తూ నేడు పదవి విరమణ చేస్తున్న సందర్భంగా, సన్మాన కార్యక్రమంలో ఘనంగా తోటి ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు ఘనంగా శాలువాలతో సత్కరించారు. విధి నిర్వహణలో ఎక్కడ విధులు నిర్వహించిన, విద్యార్థి, విద్యార్థులను తన తోటి తోబుట్టువులుగా భావించి, మంచి విద్యాబుద్ధులు నేర్పినటువంటి, ఈ రోజుతో ఉపాధ్యాయ శాఖనుండి తమ సర్వీస్ ముగించుకొని పదవి విరమణ పొందడం జరిగిందని చెప్పేటందుకు బాధగా ఉందని అన్నారు. ఒకపక్క ఉపాధ్యాయు వృత్తిని, ఇంకో పక్క కుటుంబాన్ని బ్యాలెన్స్ చేసుకుంటూ, నిబద్ధతతో పనిచేయడం గొప్ప విషయమని తెలియజేస్తూనందుకు చాలా గర్వంగా ఉందని అన్నారు. కె.శేఖరా చారి మాట్లాడుతూ, చదవంటే పుస్తకాలలో ఉన్న అక్షరాలు, మార్కులు ర్యాంకులు మాత్రమే కాదు. ప్రపంచతల్లి ఒడి మొదటి బడి అని పెద్దలంటారు. గురువులు విజ్ఞాన వ్యాప్తికి వారదలు. చదువుకోవాలని ఆశయం, ఆసక్తి గలవారికి పేదరికం అడ్డురాదని, అలా పేదరికంలో జన్మించిన వారు ఎందరో కష్టపడి చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకున్నారని, ఒకరి దగ్గర ఉద్యోగం చేసే స్థాయి వరకు మన చదువు పరిమితం కాకూడదని, ఉద్యోగం ఇచ్చే స్థాయి వరకు ఎదగాలనే లక్ష్యంతో ముందుకు సాగాలని విద్యార్థులను ఉద్దేశించి అన్నారు. వెలటూర్ జెడ్పిహెచ్ఎస్ హై స్కూల్ లో, విధి నిర్వహణలో నాకు సహకరించిన నా తోటి ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో, బాణం విష్ణు జిహెచ్ఎం, ఉపాధ్యాయులు: వెంకటనారాయణ, రమేష్, శ్రీనివాసు, దేవేంద్రం, మునీరుద్దీన్, మల్లయ్య, రవికుమార్, గోపాల్, ప్రశాంతి మేడం, విద్యార్థిని, విద్యార్థులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రక్రియపై అవగాహన సదస్సు









నారాయణపేట, మార్చి 1 (నగరనిజం ):నారాయణపేట పట్టణంలోని శ్రీ హంసవాహిని ఉన్నత పాఠశాలలో శనివారం ఎన్నికల ప్రక్రియపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మాదిరి ఎన్నికలు నిర్వహించగా పదవ తరగతికి చెందిన అక్షయ, దీపిక, నితిన్, శిరీష లు పోటీ చేశారు. 6నుంచి 10వ తరగతి వరకు విద్యార్థులకు ఓటు హక్కును కల్పించి ఓటు వేయించారు. అంతకుముందు పోటీలో నిలిచిన అభ్యర్థులు తరగతుల వారిగా ప్రచారం నిర్వహించి వారి కేటాయించిన గుర్తులకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఎన్నికల అనంతరం ఓట్ల లెక్కింపు పూర్తి చేసి విజేతను ప్రకటించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ రాజేష్ కుమార్ మాట్లాడుతూ.. ఓటు అనేది ప్రతి ఒక్కరి వజ్రాయుధమని, ప్రతి ఒక్కరు విధిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు. నిష్పక్షపాతంగా, నిజాయితీగా, ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు. పోటీలో నిలబడ్డ అభ్యర్థులు నచ్చకపోతే నోటాకు ఓటు వేయవచ్చన్నారు. ఎన్నికల ప్రక్రియ జరిగే విధానాన్ని వివరంగా తెలియజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుజాత, నమ్రత, అమల, తిరుపతి, షమీనా, విజయ, సౌజన్య, విద్యార్థులు పాల్గొన్నారు.

# -విమాన ప్రయాణికుల సంక్షేమమే లక్ష్యం - సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి

**శంషాబాద్ విమానాశ్రయంలో పోలీస్ అవుట్ పోస్ట్ ను ప్రారంభించిన మహంతి**
**ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించాలని పోలీసులకు సూచన**
**త్వరలోనే శంషాబాద్ కు విడిగా పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేస్తామని ప్రకటన**







రాజేంద్రనగర్, మార్చి 1(నగరనిజం ప్రతినిధి):దిన దినానికి విస్తరిస్తున్న శంషాబాద్ విమానాశ్రయానికి రాకపోకలు సాగించే ప్రయాణికుల సంక్షేమానికి పెద్దపీట వేస్తామని సైబరాబాద్ పోలీస్ కమీషనర్ అవినాష్ మహంతి ప్రకటించారు. విమానాశ్రయానికి ప్రతిరోజు లక్ష మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తున్న నేపథ్యంలో వారి భద్రత పెద్దపీట వేస్తున్నట్లు చెప్పారు. శనివారం నాడు శంషాబాద్ లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం వద్ద ఏర్పాటుచేసిన పోలీస్ అవుట్ పోస్టు ప్రారంభోత్సవ వేడుక కు కమీషనర్ అవినాష్ మహంతి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ మేరకు ఎయిర్పోర్ట్ సీఈవో ప్రదీప్ పాణికర్, శంషాబాద్ జోన్ డీసీపీ రాజేష్, అడిషనల్ డీసీపీ రామ్ కుమార్, విమానాశ్రయం సీఐఎస్ఎఫ్ డీఐజీ మొహంక, శంషాబాద్ ఏసీపీ శ్రీనివాసరావు తో కలిసి పోలీస్ అవుట్ పోస్టును ప్రారంభించారు కమీషనర్ అవినాష్ మహంతి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మాట్లాడిన అవినాష్ మహంతి... పోలీస్ అవుట్ పోస్టులో విధులు నిర్వర్తించే సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. విమానాశ్రయానికి ప్రతిరోజు లక్ష మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తున్న నేపథ్యంలో వారు ఎదుర్కొనే వివిధ సమస్యలను పరిష్కరించాలన్నారు. ప్రయాణికుల రద్దీ విపరీతంగా పెరిగిన నేపథ్యంలో విమానాశ్రయాన్ని విస్తరించడం జరిగిందని అందుకు అనుగుణంగా విమానాశ్రయంలో ప్రయాణికుల సౌకర్యార్థం పోలీస్ అవుట్ పోస్టును ఏర్పాటు చేయడం జరిగిందని సీపీ అవినాష్ మహంతి వివరించారు. అవుట్ పోస్టుకు ప్రస్తుత ఒక ఇన్స్పెక్టర్ సహా మొత్తం 25 మంది సిబ్బందిని నియమించడం జరిగిందన్నారు. భవిష్యత్తులో ప్రయాణికుల అవసరానికి తగ్గట్టుగా అవుట్ పోస్టులో పోలీసు సిబ్బందిని పెంచుతామని ప్రకటించారు. శంషాబాద్ విమానాశ్రయంలో పోలీసులతో పాటు సీఐఎస్ఎఫ్, కస్టమ్స్, ఇమిగ్రేషన్, ఎయిర్ ఫోర్స్, ఫైర్ సిబ్బంది ఇలా వివిధ శాఖలకు చెందిన సిబ్బంది ప్రయాణికులకు సేవలు అందించడం జరుగుతోందని సీపీ అవినాష్ మహంతి వెల్లడించారు. శంషాబాద్ విమానాశ్రయం లో అవుట్ పోస్ట్ ఏర్పాటు కోసం సహకరించిన జీఎంఆర్ అధికారులకు ఆయన కృతజ్ఞతలు చెప్పారు.

## త్వరలోనే శంషాబాద్ కు విడిగా పోలీస్ స్టేషన్- సీపీ అవినాష్ మహంతి

ప్రస్తుతం శంషాబాద్ పట్టణంలో కొనసాగుతున్న ఆర్జీఐఏ పోలీస్ స్టేషన్ శంషాబాద్ లోని ప్రజలకు సేవలు అందించడానికి ఉద్దేశించినది కాదని, అయినప్పటికీ ప్రజలకు సేవలు అందించడం జరుగుతోందని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం శంషాబాద్ లో జనాభా సంఖ్య విపరీతంగా పెరిగిన నేపథ్యంలో భవిష్యత్తులో శంషాబాద్ పట్టణానికి విడిగా పోలీస్ స్టేషన్ ను ఏర్పాటు చేస్తామని కమీషనర్ అవినాష్ మహంతి ప్రకటించారు. శంషాబాద్ లో విడిగా పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేశాక ప్రజల అవసరాలకు తగ్గట్టుగా సిబ్బందిని నియమించడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు.

# ఎయిర్‌పోర్ట్ సీఐగా స్వీకరించిన బాలరాజ్

**అభినందనలు తెలిపిన సీపీ అవినాష్ మహంతి, శంషాబాద్ డీసీపీ రాజేష్**









రాజేంద్రనగర్, మార్చి 1(నగరనిజం ప్రతినిధి):శంషాబాద్ విమానాశ్రయంలో నూతనంగా ఏర్పాటుచేసిన పోలీస్ ఔట్ పోస్ట్ నూతన ఇన్స్పెక్టర్ గా జె. బాలరాజ్ శనివారం నాడు పదవీ బాధ్యతలు స్వీకరించారు. సైబరాబాద్ కమీషనర్ అవినాష్ మహంతి, శంషాబాద్ జోన్ డీసీపీ రాజేష్ సమక్షంలో ఆయన పదవీ బాధ్యతలు చేపట్టారు. శంషాబాద్ విమానాశ్రయంలో ఏర్పాటుచేసిన పోలీస్ ఔట్ పోస్ట్ ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. పోలీస్ ఔట్ పోస్ట్ కు సీఐ బాలరాజు చేత రిబ్బన్ కట్ చేయించి ప్రారంభించడం ద్వారా సీపీ అవినాష్ మహంతి తన ప్రత్యేకతను చాటుకున్నారు. జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం అనంతరం సీపీ అవినాష్ మహంతి, డీసీపీ రాజేష్ సమక్షంలో బాలరాజు సీఐ గా పదవీ బాధ్యతలు స్వీకరించారు. సీఐ గా పదవి బాధ్యతలు స్వీకరించిన బాలరాజుకు సీపీ అవినాష్ మహంతి తో పాటు శంషాబాద్ డీసీపీ రాజేష్, అడిషనల్ డీసీపీ రామ్ కుమార్, విమానాశ్రయం సీఈవో ప్రదీప్ పాణికర్,సీఐఎస్ఎఫ్ డీఐజీ మొహంక, శంషాబాద్ ఏసిపి శ్రీనివాసరావు అభినందనలు తెలిపారు.

## ఎయిర్పోర్ట్ అధికారులకు మెమెంటోలు అందజేసిన సీపీ అవినాష్ మహంతి

ఈ సందర్భంగా జీఎంఆర్ హైదరాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ ఎక్సిక్యూటివ్ డైరెక్టర్ చల్ల ప్రసన్న, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ యార్లగడ్డ సుధీర్, ఎయిర్పోర్ట్ సెక్యూరిటీ మరియు విజిలెన్స్ హెడ్ శ్రీమన్నారాయణ రెడ్డి, సీఐఎస్ఎఫ్ డీఐజీ ఎస్.కె మొహంక, కార్పొరేట్ కమ్యూనికేషన్స్ ప్రతినిధులు అతిథి, గణేష్ బండారి తదితరులకు సైబరాబాద్ కమీషనర్ అవినాష్ మహంతి చేతుల మీదుగా మెమొంటోలు బహుకరించారు.



# బీఆర్ఎస్ నాయకులు బుట్టి రాములు ఆకస్మిక మృతి

**బుట్టి రాములు మృతి చెందడం అత్యంత బాధాకరం**
**నివాళులర్పించిన బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి**



ఇబ్రహీంపట్నం, మార్చి 1 ( నగరనిజం ) : బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ బుట్టి రాములు ముదిరాజ్ తీవ్రమైన గుండెపోటుతో మరణించారు. శనివారం తెల్లవారుజామున ఆయన తన నివాసంలో నిద్రిస్తుండగా తీవ్రమైన గుండెపోటు రావడంతో కుటుంబ సభ్యులు వెంటనే ఆయనను ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఆయన తుదిశ్వాస విడిచారు. జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి స్వగ్రామం ఎలిమినేడుకు చెందిన రాములు ఆ గ్రామ ఎంపీటీసీగా కూడా సేవలందించారు. ఆయన ఆకస్మిక మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. రాములు భార్య బుట్టి యాదమ్మ కూడా ఎలిమినేడు గ్రామ సర్పంచుగా భాద్యతలు నిర్వహించారు. సీపీఎం పార్టీలో అనేక సంవత్సరాలపాటు పనిచేసిన రాములు మంచిరెడ్డి కుటుంబంతో గల సాన్నిహిత్యంతో బీఆర్ఎస్ పార్టీలో చేరి క్రియాశీలకంగా పనిచేశారు. ముదిరాజ్ సామాజికవర్గానికి చెందిన కులపెద్దగా ఆయన సంఘం కార్యకలాపాలలో కూడా చురుకుగా పాల్గొనేవారు. రాములు ఆకస్మిక మరణంతో కలత చెందిన మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి వెంటనే గ్రామానికి చేరుకుని ఆయన మృతదేహానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. సౌమ్యుడుగా ప్రజలలో పనిచేసిన రాములు మృతి పట్ల ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. నివాళులర్పించిన వారిలో బీఆర్ఎస్ పార్టీ యువనాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి, మాజీ ఎంపిపి కృపేష్, వైస్ ఎంపీపీ ప్రతాప్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ మంచిరెడ్డి మహేందర్ రెడ్డి, మండల అధ్యక్షుడు చిలుకల బుగ్గరాములు, కార్యదర్శి భాస్కర్ రెడ్డి, డైరెక్టర్ తొట్ల యాదమ్మ, ముదిరాజ్ సంఘం నియోజక వర్గం అధ్యక్షులు గంట భిక్షపతి, చెనమోని లక్ష్మయ్య, మహేందర్ ముదిరాజ్, నర్సింహ్మ ముదిరాజ్, చంటి, బీఆర్ఎస్ నాయకులు రాజేందర్ రెడ్డి, మేడ్చల్ రాంరెడ్డి, నర్సింహ్మ, బుగ్గరాములు, మైసయ్య, యాదగిరి, ధృవ, శేఖర్ గౌడ్, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య, నాయకులు సామేలు, జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# గ్రూపు 2 పోస్టులను పెంచాలి

**ముఖ్యమంత్రికి రాజ్యసభ సభ్యులు,జాతీయ బీసీ సంక్షేమ సంఘం, అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య విజ్ఞప్తి**



హైదరాబాద్ మార్చి 1 (నగరనిజం న్యూస్ )గ్రూప్ 2 పోస్టులను 783 నుంచి 3 వేలకు పెంచాలని జాతీయ బి.సి సంక్షేమ సంఘం అధ్యకులు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు లేఖ రాశారు.గ్రూప్ 2 పోస్టులు పెద్ద మొత్తంలో వస్తాయి కానీ సంబందిత శాఖ అధికారులు తప్పుడు లెక్కలు చేసి తక్కువ చూపిస్తున్నారు.కొత్తగా ఏర్పాటు చేసిన జిల్లాలకు, మండలాలకు మున్సిపాలిటీలకు కొత్త పోస్టులు మంజూరు చేయలేదు. వీటిని వెంటనే మంజూరు చేయాలి. ఇందులో డైరెక్ట్ రిక్రూట్మెంట్ కోటా లెక్కించాలి. వాటిలో గ్రూప్–2 లో శాఖల బట్టి 30 నుంచి 40 శాతం డైరెక్ట్ రిక్రూట్మెంట్ కోటా కింద ఎన్ని పోస్టులు వస్తాయో పూర్తి స్థాయిలో లెక్కించి భర్తీ చేయాలని కోరారు .రాష్ట్రంలో కొత్తగా ఏర్పడ్డ 23 జిల్లాలోని వాటిలో 40 శాఖల జిల్లా ఆఫీసులు, తాలూకా ఆఫీసులు ఏర్పడ్డాయి. అలాగే 131 మండలాలు, 30 రెవెన్యూ డివిజినల్ ఆఫీసులు, 76 మున్సిపాలిటీలు. 7 మున్సిపల్ కార్పోరేషన్లు, 25 %ఇబ్రా% ఆఫీసులు, 31 పోలీస్ సర్కిల్స్, 7 పోలీస్ కమిషనరేట్లు, 4,383 గ్రామపంచాయతీలు కొత్తగా ఏర్పడ్డాయి. ఇందులో గ్రూప్–2 సర్వీస్ పోస్టులు పెద్ద ఎత్తున ఏర్పడ్డాయి. కొత్తగా ఏర్పాటు చేసిన జిల్లాలకు, మండలాలకు మున్సిపాలిటీలకు కొత్త పోస్టులు మంజూరు చేయలేదని, వీటిని వెంటనే మంజూరు చేయాలన్నారు. ఇందులో డైరెక్ట్ రిక్రూట్మెంట్ కోటా లెక్కించాలని, వాటిలో గ్రూప్–2 లో 30 నుంచి 40 శాతం డైరెక్ట్ రిక్రూట్మెంట్ కోటా కింద ఎన్ని పోస్టులు వస్తాయో పూర్తి స్థాయిలో లెక్కించి భర్తీ చేయాలన్నారు. అలాగే గత 10 సంవత్సరాలుగా గ్రూప్–1 స్థాయి పోస్టులు, గ్రూప్–2 పోస్టులలో ఎంతమంది రిటైర్ అయ్యారని,ఎంతమందికి ప్రమోషన్లు ఇచ్చారు. లెక్కించి భర్తీ చేయాలని లకోరారు.కొత్త తరాన్ని –యువతరాన్ని డైరెక్టు రిక్రూట్ మెంట్ ద్వారా ప్రభుత్వ యంత్రాంగంలోకి తీసుకువస్తే సమర్ధవంతమ్కైన, అవినీతికి తావులేని పాలన లభిస్తుంది. యువత శక్తి–యుక్తులు సమాజాభివృద్ధికి ఉపయోగించ వచ్చును. యువతను పాలనరంగం లోకి తీసుకువస్తే ఉత్సాహంతో, అంకిత భావంతో నిజాయితీగా పని చేస్తారన్నారు.

# తెలంగాణను ఒక ట్రిలియన్ అమెరికన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా మార్చడమే మా లక్ష్యం

**గ్రోత్ ఎక్స్ 2025 సమ్మిట్‌ను ప్రారంభించిన ఐటీ మంత్రి డి. శ్రీధర్ బాబు**
**తెలంగాణలో డిజిటల్ వ్యాపార అభివృద్ధికి నూతన దారులు**



హైదరాబాద్, మార్చి 01(నగరనిజం) : తెలంగాణ వాణిజ్య మరియు పరిశ్రమల సమాఖ్య (టీఎఫ్‌సీసీఐ) వాణిజ్య సమాచార సాంకేతికత (ఐసీటీ) కమిటీ ఆధ్వర్యంలో మాదాపూర్‌లోని హెచ్ఐసీసీలో "డిజిటల్ వైపు వెళ్లండి, వ్యాపారాన్ని పెంచండి" అనే ప్రధాన అంశంతో గ్రోత్ ఎక్స్ 2025 శిఖరం ఘనంగా నిర్వహించబడింది. ఈ శిఖరం కృత్రిమ మేధస్సు (కేఎమ్) ఆధునిక యుగంలో వ్యాపార అభివృద్ధికి సాంకేతికత వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు, రాష్ట్ర ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, భవానీ (వాణిజ్య మరియు పరిశ్రమల మంత్రిత్వ శాఖ ఉప అభివృద్ధి కమిషనర్) తదితరులు పాల్గొన్నారు. మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, డిజిటల్ మార్పులు వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా సంస్థలు (ఎంఎస్ఎంఈలు, ఎస్ఎంఈలు) ఈ మార్పును స్వీకరించకపోతే పోటీ సామర్థ్యాన్ని కోల్పోతారని హెచ్చరించారు. సాంప్రదాయ వ్యాపార విధానాలను ఆధునిక డిజిటల్ వ్యూహాలతో సమకాలీకరించాల్సిన అవసరం ఉందని ఆయన వివరించారు.

## తెలంగాణ డిజిటల్ విప్లవంలో ముందంజలో

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను లక్ష కోట్ల డాలర్ల స్థాయికి తీసుకెళ్లడమేనని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్రం జాతీయ సగటు వృద్ధి రేటు (8 శాతం) కంటే ఎక్కువ, 17.98 శాతం వృద్ధిని సాధించడం గర్వకారణమని తెలిపారు. కృత్రిమ మేధస్సు వినియోగం వ్యాపారాల్లో సామర్థ్యాన్ని పెంచడం, లాభదాయకతను మెరుగుపరచడం, సమగ్ర వృద్ధికి దోహదపడుతుందని వివరించారు.

## కృత్రిమ మేధస్సును ప్రభుత్వ ప్రాధాన్యతగా ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

కృత్రిమ మేధస్సు రాష్ట్ర ప్రగతికి కీలక అంశంగా మారిందని, అందుకే తెలంగాణ ప్రభుత్వం దీనిని అత్యంత ప్రాముఖ్యతతో తీసుకుంటుందని మంత్రి అన్నారు. ఇటీవల జరిగిన ప్రపంచ కృత్రిమ మేధస్సు శిఖరం తెలంగాణ డిజిటల్ ప్రగతికి మైలురాయి అని పేర్కొన్నారు.

## ఈవై థాట్ క్యాపిటల్ నివేదిక ఆవిష్కరణ

గ్రోత్ ఎక్స్ 2025 జ్ఞాన భాగస్వామి అయిన ఎర్నస్ట్ అండ్ యంగ్ సంస్థ రూపొందించిన థాట్ క్యాపిటల్ నివేదికను మంత్రి ఆవిష్కరించారు. సంస్థ భాగస్వామి అనిర్బన్ ముఖర్జీ నివేదిక ప్రధానాంశాలను వివరిస్తూ, భారతదేశ డిజిటల్ విప్లవం ఒక ధోరణి కాదని, దేశ ఆర్థిక వ్యవస్థకు మలుపు తీసుకువచ్చే కీలక ఘట్టమని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమం ద్వారా వ్యాపార అభివృద్ధికి అవసరమైన జ్ఞాన భాగస్వామ్యం, అగ్రభాగ సంపాదన, ఆదాయ అవకాశాల గురించి చర్చించడమే కాకుండా, వ్యాపారం, పరిశ్రమల ప్రగతికి నూతన మార్గాలను అన్వేషించడానికి సహాయపడిందని నిర్వాహకులు తెలిపారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# సృజనాత్మకతతో భోధన చేయాలి

# జిల్లా విద్యాశాఖాధికారి ఎ రమేష్ కుమార్





నాగర్ కర్నూల్ జిల్లా మార్చి 1 (నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం): స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల నాగర్ కర్నూల్ లో 2024 అక్టోబర్లో డీఎస్సీ ద్వారా నియామకం అయిన 129 నూతన ఉపాధ్యాయులకు మూడు రోజుల శిక్షణ కార్యక్రమంలో గణితం పరిసరాల విజ్ఞానం సబ్జక్ట్స్ పై శిక్షణలో భాగంగా శనివారంరెండవ రోజు ప్రారంభమైంది. కార్యక్రమంలో భాగంగా డిఈఓ ఎ.రమేష్ కుమార్ మాట్లాడుతూ... విద్యార్థులలో కనీస సామర్థ్యాల సాధనకై కృషి కొనసాగించాలని, విద్యార్థుల్లో విద్యాప్రమాణాలు పెంపొందించేందుకు ప్రతి ఉపాధ్యాయుడు సృజనాత్మకత తో భోధన చేయాలని కోరారు. ప్రతి ఉపాధ్యాయుడు ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం కలిగించి ఎన్రోల్మెంట్ పెంచేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ శర్ఫుద్దీన్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిద్ధిక్ అహ్మద్ రిసోర్స్ పర్సన్స్ లక్ష్మీనరసింహారావు మణికంఠ శ్రీనివాస్ రెడ్డి, సాయిరెడ్డి, పాండు, నారాయణరావు, నెహ్రూ, ప్రసాద్, ఉపాధ్యాయులు పాల్గొని, పలు బోధనాంశాలపై చర్చించారు.

## కొత్తూరు తండాలో పంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు రవి నాయక్, బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్,ఎస్ఐ జి.శ్రీనివాస్ తో కలిసి కెమెరాలను ప్రారంభించిన చైర్ పర్సన్ లావణ్య దేవేందర్ యాదవ్,







షాద్నగర్ ప్రతినిధి మార్చ్ 1 నగర నిజం: కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని కొత్తూరు తండా శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను శనివారం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్,ఎస్ఐ జి.శ్రీనివాస్ తో కలిసి చైర్పర్సన్ ప్రారంభించారు.సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు వచ్చిన దాత రవి నాయక్ ను వారు అభినందించారు.అంతకు ముందు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సోమ్లా నాయక్,మాజీ ఎంపిటిసి జంగ గళ్ళ కృష్ణయ్య, బండి కృష్ణ, సిటీ కేబుల్ వెంకటేష్, రాజశేఖర్,తండా పెద్దలు శ్రీను గోపాల్, దేవుల, రెడ్యా, శంకర్, బాలు, రూప్ సింగ్, సురేందర్, రామదాసు,తాన్య, తదితరులు పాల్గొన్నారు.

# సౌత్ సెంట్రల్ విజయవాడ డివిజన్ అభివృద్ధికి మరింత కృషి చేస్తా

### సౌత్ సెంట్రల్ రైల్వే డివిజనల్ రైల్వే యోజెస్ కన్సల్టెంట్యు కమిటీ సభ్యులు కాలపురెడ్డి సాయిబాబా



విజయవాడ ,మార్చ్ 1, (నగరనిజం న్యూస్): సౌత్ సెంట్రల్ విజయవాడ డివిజన్ అభివృద్ధికి మరింత కృషి చేస్తానని సౌత్ సెంట్రల్ రైల్వే డివిజనల్ రైల్వే యోజెస్ కన్సల్టెంట్యు కమిటీ సభ్యులుగా ఆంధ్రప్రదేశ్ పాలకొల్లుకు చెందిన కాలపురెడ్డి సాయిబాబా అన్నారు. రాంబాబుతో సాయిబాబా రైల్వేలో ప్రయాణికులు, సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. రైల్వేలో ప్రయాణికులు పడుతున్న ఇబ్బందులను ఈ సందర్భంగా సాయిబాబా రాంబాబు దృష్టికి తీసుకెళ్లారు. యుటిఎస్ ఏపిపి ద్వారా రైల్వే టికెట్లు సులువుదరంగా బుక్ అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం సాయిబాబా మీడియా తో మాట్లాడుతూ సౌత్ సెంట్రల్ రైల్వే లో సిబ్బంది ఎదురుకొంటున్న సమస్యలు. అలాగే ప్రయాణికులకు మెరుగ్గైన సేవలకు తనవంతు కృషి చేయగలనన్నారు. మరింత అభివృద్ధికి కృషి చేశానని ఈ సందర్భంగా తెలియచేసారు. రైల్వే సిబ్బంది, ప్రయాణికులకు రైల్వే పరంగా సమస్యలుంటే 8919192508 నంబర్ కు ఫోన్ చేయగలరని సాయిబాబా కోరారు. ఈ సమావేశంలో ఎస్.రవికుమార్ యాదవ్, రాధా, సాయి తేజ, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పంతంగి ఎంపిపిఎస్ పాఠశాలలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



చౌటుప్పల్ మార్చ్ 1 (నగర నిజం) : చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామం ప్రాథమిక పాఠశాల నందు ప్రధానోపాధ్యాయులు బల్ల బాలరాజు ఆధ్వర్యంలో స్వపరిపాలనా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. విద్యార్థులు రాజకీయ నాయకులుగా,అధికారులుగా, ఉపాధ్యాయులుగా వ్యవహరించడం జరిగింది. ముఖ్యమంత్రిగా అలోక్, ఎమ్మెల్యేగా అక్షయ్, గ్రామ సర్పంచ్ గా నిషాంత్, డి ఈ ఓ టీసీఎస్ జశ్విక ఏమ్మెల్యే గా అక్షయ్, గ్రామ సర్పంచ్ గా మేఘనాథ్, సి ఎస్ మేఘనాథ్, కలెక్టర్ గా దేవి శ్రీ, డి ఈ ఓ గా జశ్విక, ఎమ్మార్వో గా రిషిక, ఎంపీడీఓ గా ఆనంది, ఎంఈఓ గా అక్షర, పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా ఆశ్రిత్, ఉపాధ్యాయులు గా రంజిత్, అక్షిత్, లోహిత్, భానుశ్రీ, గ్రీసి వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయు ఐ . శ్రీనివాస్, డి . మంజు శ్రీ , కె సరిత వాలంటీర్లు, స్వప్న, దీపిక, మమత పాల్గొన్నారు.

# 31 ఏళ్ల తరవాత కలిసిన స్నేహబంధం




చౌటుప్పల్ మార్చ్ 1 (నగర నిజం) : చౌటుప్పల్ మండలం దండు మల్కాపుర్ జిల్లా పరిషత్ పాఠశాల లో 31 ఏళ్ల తీపి జ్ఞాపకాలను శ్రీ ఆంధోళ్ మైసమ్మ దేవాలయం వద్ద పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. 1992-93 విద్యా సంవత్సరం నాటి పూర్వపు విద్యార్థులు 31 ఏళ్ల తర్వాత వారు కలుసుకుని ఆనందంగా గడిపారు.వాట్సప్ వేదికగా గత నెల రోజుల నుంచి మిత్రులందరూ ఒకరినొకరు పరిచయం చేసుకుని ఈ కార్యక్రమం నిర్వహించుకున్నారు. ఎన్నో ఏళ్ల తర్వాత ఒకరినొకరు కలుసుకుని మధుర జ్ఞాపకాలను తలుచుకుంటూ సంతోషంగా గడిపారు. వారు చదువుకున్న రోజుల్లో కొన్ని మధుర జ్ఞాపకాలు గుర్తుచేసుకుంటూ సందడి చేశారు. పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ గతానికీ ఇప్పటికీ పాటశాల ఎంతో అభివృద్ధి జరిగిందని గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో సునీత, హైమవతి,కళమ్మ, సుజాతా,మాధవి,ప్రభావతి,అరుణ,బాగ్యమ్మ,నర్సిరెడ్డి,రవిందర్ రెడ్డి,నాగేష్, యాదయ్యా, జంగారెడ్డి, యాదగిరి, కృష్ణ, శ్రీనివాస్,జనార్ధన్,శంకర్,జంగయ్య,గణేష్,గోపాల్ చారి తదితరులు పాల్గొన్నారు.

# విశ్వవేద హైస్కూల్లో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు















నగరనిజం తాండూర్ ప్రతినిధి మార్చ్ 1: సైన్స్ ప్రదర్శనలతో విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకత, నైపుణ్యాలు వెలికి తీయడానికి సైన్స్ ఫేర్స్ ఉపయోగ పడతాయని వికారాబాద్ జిల్లా తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి అన్నారు. శనివారం తాండూర్ పట్టణంలోని విశ్వవేద హైస్కూల్ జాతీయ సైన్స్ దినోత్సవం నిర్వహించారు.ముందుగా ప్రఖ్యాత భారతీయ శాస్త్రవేత్త చంద్రశేఖర వెంకట రామన్ ఫొటోకి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ..భారతీయ శాస్త్రవేత్త వైద్యుడు సీవీ రామన్ కనుగొన్న రామన్ ఎఫెక్ట్ గౌరవార్థం ఫిబ్రవరి 28న భారతదేశ వ్యాప్తంగా జాతీయ సైన్స్ దినోత్సవాన్ని జరుపు కుంటున్నామన్నారు. ద్రవాలపై పడిన కాంతి కిరణాలు ఎలా పరిక్షేపం చెందుతాయో తెలిపే పరిశోధన ఫలితాన్నే రామన్ ఎఫెక్ట్ అంటారని తెలిపారు. సిఎం రేవంత్ రెడ్డి విద్యాభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తున్నారని అన్నారు. విద్యార్డులు చదువులో రాణించి దేశానికి, ప్రాంతానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్డులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. అదే విదంగా విశ్వవేద స్కూల్అధ్యక్షులు డాక్టర్ సంపత్ కుమార్ నేషనల్ సైన్స్ డే సందర్బంగా విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సైన్స్ పరికరాల విశ్లేషణను ఎమ్మెల్యేకి వివరించారు. పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు తమ ప్రావీణ్యాలతో ప్రాజెక్టులను రూపొందించి ప్రదర్శించి అతిధులకు వివరించారు.ఈ కార్యక్రమంలో తాండూర్ మార్కెట్ కమిటి చైర్మన్ బాలిరెడ్డి, కోట్ పల్లి మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ నారాయణ రెడ్డి, మాజీ కౌన్సిలర్ ప్రభాకర్ గౌడ్, రాము, రావూఫ్, నర్సిములు, స్కూల్ ప్రిన్సిపల్ వెంకటేష్, డైరెక్టర్లు సుజాత, గణేష్ కుమార్ తాండూర్ నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.




## వెంకమ్మగూడలో ఘనంగా భ్రమరాంబ మల్లికార్జున కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి, మాజీ ఎంపీపీ వై రవీందర్ యాదవ్ చేగుర్ మాజీ సర్పంచ్ మామిళ్ళ సంతోష విఠల్







షాద్నగర్ ప్రతినిధి మార్చ్ 1 నగర నిజం నందిగామ మండలం ఉమ్మడి చేగుర్ గ్రామ పరిధిలోని వెంకమ్మగూడ గ్రామంలో భ్రమరాంబ మల్లికార్జున కళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి, మాజీ ఎంపీపీ వై రవీందర్ యాదవ్, మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, కొత్తూరు మాజీ జెడ్పిటిసి ఎమ్మె శ్రీలత సత్యనారాయణ, మాజీ సర్పంచ్ మామిళ్ళ సంతోష విట్టల్, హాజరయ్యారు.అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ..అందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండేలా దీవించమని ఆ స్వామి వారిని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో పీఎసీఎస్ చైర్మన్ గొల్లపల్లి అశోక్, మాజీ చైర్మన్ విఠల్, మాజీ సర్పంచులు వెంకట్ రెడ్డి, అశోక్, శ్రవణ్ పట్వారీ, రాజు, కుమార్, జె.కె నర్సింలు, నాయకులు మెండే కృష్ణ యాదవ్, జంగిలి కుమార్, బండ మల్లేష్, శ్రీశైలం, సురేష్ గౌడ్, కుమ్మరి దేవప్ప, గొల్లపల్లి విజయ్, వడ్డే శ్రీనివాస్, తదితరులు, గ్రామస్థులు పాల్గొన్నారు.




# జర్నలిస్టులకు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా-ఎమ్మెల్యే జీయంఆర్

## జర్నలిస్టుల సంఘం మండల నూతన అధ్యక్షుని సన్మానించిన ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి



మార్చి,1, (నగరనిజంప్రతినిధి): జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి అన్నారు.దేవరకద్ర మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో దేవరకద్ర ,కౌకుంట్ల, జర్నలిస్టుల సంఘం నూతన కమిటీని ఎన్నుకున్న సందర్భంగా జర్నలిస్టుల సంఘం మండల అధ్యక్షులు రాజశేఖర్ ను, సభ్యులను,ఘనంగా శాలువా తో సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమాజంలో చైతన్యానికి జర్నలిస్టులు నాంది పలకాలన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో జర్నలిస్టుల సేవలు ఎంతో కీలకమన్నారు. జర్నలిస్టులకు హెల్త్ కార్డులు,ఇళ్ల స్థలాలు,అక్రిడేషన్ కార్డు,ఇతర సంక్షేమ పథకాల అమలుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. జర్నలిస్టుల సమస్యలపై అసెంబ్లీలో ప్రస్తావిస్తానన్నారు.జర్నలిస్టులకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ కోశాధికారి ఎండి యాకుబ్,జర్నలిస్టుల సభ్యులు ఎండి షఫీ,రాజేందర్ గౌడ్,సంతోష్, శ్రీనివాసులు,రాజ్ కుమార్, మరియు మండల అధ్యక్షులు అంజిల్ రెడ్డి,మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన వస్త్రాలంకరణ వేడుకకు హాజరైన బోయిన వేణు



ఖమ్మం : మార్చి 1,( నగర నిజం ప్రతినిధి) : పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలం రాయగూడెం గ్రామంలో వెన్నబోయిన బ్రహ్మం-నాగమణి దంపతుల కుమార్తె కుమారుడీ నూతన వస్త్రాలంకరణ మరియు పంచకట్టు వేడుకకు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ ఉపాధ్యక్షులు బోయిన వేణు హాజరై చిన్నారులు గోపిక మునేష్ కుమార్ లను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు నంబూరి నరేష్ గాలం వీరబాబు కంటు సత్యనారాయణ కాలంగి వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# విజ్ఞాన శాస్త్రంలో విద్యార్థుల ప్రదర్శనలు

## చిన్నారుల మేధస్సు నుంచి ఆవిష్కృతమైన పరిశోధనలు నూతన ఆలోచనలకు నాంది పలకాలి-ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాస్





ఖమ్మం : మార్చి1,( నగర నిజం ప్రతినిధి ):ఖమ్మం : జమ్మిబండ నారాయణ పాఠశాలలో ఒకటవ తరగతి నుండి ఐదవ తరగతి వరకు వివిధ సబ్జెక్టులలో ప్రాజెక్టులు ఉపాధ్యాయులను , తల్లిదండ్రులను ఎంతో ఆకర్షించుకున్నాయి . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాస్ పాల్గొని తిలకించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోని శాస్త్రీయ వైఖరిని పెంపొందించుకుని పరిశోధనాత్మక ధోరణిలో నడవాలని సూచించారు . చిన్నారుల మేధస్సు నుంచి ఆవిష్కృతమైన రకరకాల ప్రదర్శనలు నూతన ఆలోచనలకు నాంది పలకాలని కోరారు . ఏజీఎం రాంకి ఈ ప్రదర్శనలో సోలార్ సిస్టం ఒక చిన్న పాటి మ్యూజియం అందరినీ ఆకట్టుకునే విధంగా ఉందని తెలిపారు . ఈ కార్యక్రమంలో ఆర్ ఐ క్రాంతి జెడ్ సి ఓ ప్రవీణ్ చాంప్స్ కో ఆర్డినేటర్ వినోద కిడ్స్ కో ఆర్డినేటర్ నీలిమ ప్రిన్సిపల్ రేఖ ఎఒ నరసింహారావు ఉపాధ్యాయులు తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# మాదిగ అమరవీరులకు ఘన నివాళులు



ఖమ్మం : మార్చి1,(నగర నిజం ప్రతినిధి):ఖమ్మం పట్టణంలో దామన్న సైన్యం ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ వర్గీకరణకు అసెంబ్లీలో ఆమోదించి మాదిగలకు తొమ్మిది శాతం రిజర్వేషన్ ప్రకటించిన తెలంగాణ లో మాదిగ అమరవీరులక వర్గీకరణ ఉద్యమంలో అమరులైన ఉద్యమకారులకు శనివారం నివాళులర్పించారు . నివాళులర్పించిన వారిలో జిల్లా కాంగ్రెస్ నాయకులు వేల్పుల మురళి , గరికపాడు సొసైటీ డైరెక్టర్ మెరుగు రత్నరాజు , వైద్య ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ దామోదర రాజనర్సింహ పిలుపుమేరకు వర్గీకరణ ఉద్యమంలో అమరులైన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపి నివాళులర్పించారు . అలాగే అమరులైన కుటుంబాలకు మంత్రి ఒక్కొక్క కుటుంబానికి 5 లక్షల రూపాయలు సొంత ఖర్చులు ఇవ్వడం జరిగింది . అనంతరం దామోదర రాజనర్సింహ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు . తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి అసెంబ్లీలో వర్గీకరణ బిల్లు చట్టం తీసుకుని రావాలని మాదిగలంతా కాంగ్రెస్ వైపు అండగా ఉండాలని వారన్నారు ఈ కార్యక్రమంలో ప్రకాష్ రావు బంక రవికుమార్ ఇలారపు రత్నబాబు ఇసుకల సురేష్ కొమెర నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# కంఠ మహేశ్వరునికి జలాభిషేకం




ఖమ్మం : మార్చి1,( నగర నిజం ప్రతినిధి ):ఖమ్మం జిల్లా నేలకొండపల్లి గౌడ కులస్థుల ఆరాధ్య దైవం కంఠ మహేశ్వర స్వామి, సురమాంబ దేవి,ఎల్లమ్మ తల్లి, మైసమ్మ తల్లి,ల ఆలయ ద్వితీయ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని నేలకొండపల్లి పట్టణం కేంద్రం లో జల బిందెల కార్యక్రమాన్ని భక్తి శ్రద్దల నడుమ ఘనంగా నిర్వహించారు. ఈ క్రతువు లో గౌడ కుల పెద్దలు మహిళలు యువతీ యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. డీజే పాటలతో ఊరేగింపుగా దేవతామూర్తులను ఆరాధించారు. స్వామివారు గడప గడపకు రాగా భక్తులు జలాభిషేకం చేశారు. సర్వ మానవాళి సుభిక్షంగా ఉండాలని ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ తోపాటు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా రథోత్సవ వేడుకలు

## భారీ బందోబస్తు నిర్వహించిన మహేశ్వరం పోలీసులు





మహేశ్వరం మార్చ్ 01 (నగరనిజం) : మహాశివరాత్రి బ్రహ్మోత్సవ వేడుకల్లో భాగంగా మహేశ్వరం శ్రీ శివగంగ రాజరాజేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో రథోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఆలయ కమిటీ చైర్మన్ అల్లే కుమార్ ఆధ్వర్యంలో శివగంగా పరిసర ప్రాంతాల్లో రథోత్సవం వేడుకలు ఎంతో వైభవంగా నిర్వహించడంతో భక్తులు కమనీయంగా తిలకించారు. రథోత్సవ వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా మహేశ్వరం జోన్ డిసిపి సునీత రెడ్డి ఆదేశాల మేరకు మహేశ్వరం సీఐ వెంకటేశ్వర్లు తన సిబ్బందితో భారీ బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్వర్ణగంటి ఆనందం కాకి ఈశ్వర్, కూన యాదయ్య, పోతర్ల తిరుపతయ్య పోల్కం బాలయ్య మునుగపాటి నవీన్ కాకి కుమార్, కాడెమోని ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

# పాల్మాకుల్‌లో బిక్షపతి అనే వ్యక్తి అదృశ్యం

## పోలీసులకు ఫిర్యాదు చేసిన కుటుంబ సభ్యులు

## మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు





రాజేంద్రనగర్, మార్చి 1(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని పాల్మాకుల్ గ్రామంలో ఓ వ్యక్తి అదృశ్యమయ్యాడు. కాటుకూరి బిక్షపతి (74 ) అనే వృద్ధుడు అదృశ్యం కావడంతో కుటుంబ సభ్యులు శంషాబాద్ రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో మిస్సింగ్ కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ నరేందర్ రెడ్డి శనివారం నాడు ప్రకటించారు. సీఐ నరేందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... పాల్మాకుల్ గ్రామానికి చెందిన కాటుకూరి బిక్షపతి (74) అనేవృద్ధుడు ఫిబ్రవరి 28వ తేదీన ఉదయం 6 గంటలకు ఇంట్లో ఎవరికి సమాచారం ఇవ్వకుండా బయటకు వెళ్లిపోయాడు. ఇప్పటివరకు తిరిగి రాకపోవడంతో బిక్షపతి జాడ కోసం బంధువుల ఇళ్లల్లో వెతికారు. అయినా ఫలితం లేకపోవడంతో శనివారం నాడు శంషాబాద్ రూరల్ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. బిక్షపతి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ నరేందర్ రెడ్డి వెల్లడించారు. బిక్షపతి ఎత్తు 5.3 , తెల్ల కుర్తా మరియు పంచ ధరించి ఉన్నట్లు, తెలుగు భాష మాత్రమే మాట్లాడుతాడని సీఐ వివరించారు. బిక్షపతి కి సంబంధించి ఎవరికైనా ఏదైనా సమాచారం తెలిస్తే పోలీసులకు తెలియజేయాలని సీఐ నరేందర్ రెడ్డి సూచించారు. ఈ మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ప్రకటించారు.

# ఎస్సీ వర్గీకరణలో రిజర్వేషన్ల కేటాయింపులు శాస్త్రీయంగా చేయాలి



(హావేళ్ళి ఘణపూర్ మండలం// మెదక్ నగర నిజం ప్రతినిధి) మార్చి 01: మెదక్ జిల్లా కేంద్రంలో శనివారం రోజున మెదక్ ఐబి లో మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవ సమావేశం సందర్భంగా ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జరిగింది.రాష్ట్ర ప్రభుత్వం తీసుకురాబోతున్న ఎస్సీ వర్గీకరణ చట్టంలో అన్ని కులాలకు రిజర్వేషన్ల కేటాయింపులు శాస్త్రీయంగా జరిగేలా చూడాలని ఎమ్మార్పీఎస్ మెదక్ జిల్లా అధ్యక్షులు చెట్లపల్లి యాదగిరి మాదిగ,మెదక్ జిల్లా కార్యనిర్వాక అధ్యక్షులు అస్తారుగళ్ల బాలరాజ్ మాదిగ జిల్లా ప్రధాన కార్యదర్శి మలిశెట్టి రవి మాదిగ, జిల్లా ఉపాధ్యక్షులు ఎర్పుల పరమేష్ మాదిగ డిమాండ్ చేశారు. మెదక్ గెస్ట్ హౌస్ లో మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ రాజు-(యంఎస్ఎఫ్) మెదక్ జిల్లా అధ్యక్షులు నాయకులు ఏలూరి సంపత్ కుమార్ మెదక్ మండల చెవిటి గట్టయ్య అధ్యక్షులు ఉపాధ్యక్షులు అనసరం యాదగిరి తుడుము నరసింహులు ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ మీద నియమితులైన జస్టిస్ షమీమ్ అక్తర్ నేతృత్వంలోని ఏక సభ్య కమిషన్ సమర్పించిన నివేదిక లోపభూయిష్టంగా ఉందని అన్నారు.వివిధ కులాలను గ్రూప్ లలో చేర్చే అంశంలో మరియు వివిధ గ్రూప్ లకు రిజర్వేషన్లు కేటాయించే విషయంలో నిర్దిష్టమైన ప్రామాణిక సూత్రాలను పాటించలేదని అన్నారు.అందువల్లనే రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ఆమోదించిన ఈ ఎస్సీ వర్గీకరణ మీద ఎస్సీలలో ఉన్న ఏ కులం కూడా ఎన్నో అనుమానాలే తప్ప సంతృప్తిగా లేదని అన్నారు. ఈ విషయాన్ని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సాదాసీదా గా గుర్తించాలని అన్నారు.గ్రూప్ - 1 లో ఉన్న మన్నె ,పంబాల కులాలను గ్రూప్ - 3 లో చేర్చాలని డిమాండ్ చేశారు.గ్రూప్ - 2 లో ఉన్న మాదిగలకు న్యాయబద్ధంగా రిజర్వేషన్లు కేటాయించడంలో కమిషన్ వివక్షతను చూపెట్టిందని అన్నారు.అత్యధిక జనాభా కలిగి ఉన్న మాదిగలకు 9% రిజర్వేషన్లు కేటాయించడం అన్యాయమని అన్నారు. జనాభా ప్రాతిపదికన చూస్తే 12% రావాలని లేదా కమిషన్ నియమ నిబంధనలు పాటించినా 11% రిజర్వేషన్ వస్తాయని అన్నారు.కానీ మాల కులానికి లాభం చేకూర్చడం కోసమే కమిషన్ మరియు రాష్ట్ర ప్రభుత్వం శాస్త్రీయతను ,హేతుబద్ధతను రాజ్యాంగ రిజర్వేషన్ల ఉప వర్గీకరణ పాటించలేదని అన్నారు.ఇప్పటికైనా ఈ లోపాలను, పొరపాట్లను సవరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఎస్సీ అనగారి కులాలకు న్యాయం జరిగేలా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మాదిగ ఉపకులాల పక్షాన తగిన చొరవ తీసుకోవాలని కోరారు ఎస్సీ వర్గీకరణను వెంటనే సక్రమంగా చేపట్టాలని జరిగినటువంటి కుట్రపూరితమైన లోపాలను పునసమీక్షించాలని డిమాండ్ చేశారు. లేకుంటే భవిష్యత్ ఉద్యమ ప్రయాణంలో ముందుకు సాగుదామని అన్నారు.అందులో భాగంగా ఎస్సీ వర్గీకరణ కోసం ఆనాడు ప్రాణాలు అర్పించిన మాదిగ అమర వీరుల కు ఈరోజు నివాళులర్పించడం బాధాకరమన్నారు జరగబోయే ఉద్యమ కార్యచరణలో ఏ బి సి డి ల సాధనలో భాగస్వామ్యం కొరకు మాదిగ విద్యార్థులు తమ హక్కులు సాధించుకోవడానికి పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సంజీవులు మాదిగ,సురేష్ దేవేందర్ రంజిత్ యాదగిరి రమేష్ వెంకటేష్ ఎమ్మార్పీఎస్ ఎంఎస్ఎఫ్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# హావేళ్ళి ఘణపూర్ మండలం సర్దన గ్రామంలో మాదిగ అమరవీరులకు నివాళులు



(హావేళ్ళి ఘణపూర్ మండలం మెదక్ నగర నిజం ప్రతినిధి) మార్చి 01. మెదక్ జిల్లా హావేళ్ళి ఘణపూర్ మండలం లోని సర్దన గ్రామంలో మాదిగ అమరవీరులకు నివాళులు అర్పించారు.వారు మాట్లాడుతూ మాదిగ అమరవీరుల సంస్కరణ దినోత్సవం పురస్కరించుకొని శనివారం రోజు సర్దన గ్రామంలో అమరవీరులకు పూలమాలలు వేసి అమరవీరులను తలుచుకుంటూ నినాదాలు చేస్తూ నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో గ్రామ ఎమ్మార్పీఎస్ (ఎమ్మార్పీఎస్) కార్యకర్తలు కందారం రాజు ఎనమిది సతీష్ డప్పు నర్సింలు డప్పు శ్రీనివాస్ పోల్కంపేట ఎవన్ డప్పు రాజు కందారం శివకుమార్ పోల్కంపేట గణేష్ కందారం ఎనమిది ప్రకాష్ కందారం వంశి వర్ధన్ బొయ్య పోత్ లక్ష్మణ్ శివ్వయల పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# ఉత్సాహంగా పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సభ

**ఘనంగా నిర్వహించిన సెయింట్ జూడ్స్ హై స్కూల్**

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న వికారాబాద్ మహిళా పోలీస్ స్టేషన్ సిఐ**

**అలరించిన విద్యార్థిని విద్యార్థుల నృత్య ప్రదర్శనలు**

**శ్రమనీ ఆయుధమైతే విజయం నీ బానిస అవుతుంది**

**విజయం మీదే: దిగులు బాధ లక్ష్యానికి శత్రువులే!**

**మహిళ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శివచంద్ర**








వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 1 నగరనిజం : పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సభను 9వ తరగతి విద్యార్థులు ఉత్సాహంగా ఘనంగా శనివారం నాడు సెయింట్ జూడ్స్ హై స్కూల్ ప్రిన్సిపల్ పద్మ సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వికారాబాద్ జిల్లా మహిళ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శివచంద్ర పాల్గొన్నారు. అతిథులుగా ఫాదర్ డెన్నిస్ భాస్కర్, టీ.రాజారెడ్డి ఇన్యాసమ్మ రిటైర్డ్ టీచర్స్ సెయింట్ జూడ్స్ వికారాబాద్. స్పెషల్ గెస్ట్ లుగా ఉషారాణి సెయింట్ జూడ్స్ ప్రైమరీ పాఠశాల వికారాబాద్, జెస్సి జోసెఫ్ ఇంచార్జ్ బీఈడీ బీఈడీ సెయింట్ జూడ్స్ పాఠశాల వికారాబాద్. బి అన్నమ్మ, కరస్పాండెంట్, లు పాల్గొన్నారు. పాఠశాల ప్రిన్సిపల్ పద్మ ముఖ్య అతిథులకు ఘన స్వాగతం పలికారు. తర్వాత సాంప్రదాయపద్ధంగా జ్యోతి ప్రజ్వలనచేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న వికారాబాద్ మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శివచంద్ర మాట్లాడుతూ విద్యార్థులు పదవ తరగతిలో 100% ఉత్తీర్ణత సాధించాలని ప్రతి విద్యార్థి విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన సూచించారు. శ్రమ నీ ఆయుధం అయితే విజయం నీ బానిస అవుతుందని శివచంద్ర అన్నారు. ప్రతి ఒక్కరికి ఏదో ఒక లక్ష్యం ఉండనే ఉంటుందని ఆయన గుర్తు చేశారు. ఒక్క ప్రయత్నంలోనే అద్భుతం జరగాలంటే అత్యాశ అవుతుందన్నారు. మహానుభావులు సైతం లక్ష్యాన్ని చేదించడానికి ఎన్నో తిప్పలు పడుతుంటారన్నారు. విద్యార్థులు అన్నిటిని అధిగమిస్తూ కష్టాన్ని ఇష్టంగా ఆహ్వానిస్తూ ధైర్యంగా ముందుకు సాగి మీ ప్రయాణాన్ని చివరి వరకు కొనసాగించగలరో వారే విజయాన్ని అందుకోగలరన్నారు. పరీక్షల ముందట ఏవైనా సమస్యలు వస్తే దిగులుతో కూర్చోకుండా సమస్య పరిష్కారం కోసం పరిష్కార మార్గం వెతుక్కోవాలన్నారు. సమస్య ఉన్నదని దిగులుతో కూర్చుంటే పరిష్కారం కాదని గుర్తు చేశారు. మనమేదైనా మంచి కార్యం తలపెడితే ఏదో ఒక సమస్య ముందుంటుందన్నారు. అదే మన విజయాన్ని ఆపే అడ్డుగోడగా ఉంటుందన్నారు. దిగులు మన భవిష్యత్తును శూన్యం చేస్తుందని శివచంద్రన్నారు. ఏదైనా సమస్య వస్తే మనసుని దృఢంగా సంకల్ప బలంతో ముందుకు నడవాలన్నారు. మనపై మనకు నమ్మకం చాలా ముఖ్యమని గుర్తు చేశారు. నమ్మకం లేకపోతే ఎంత కష్టపడ్డ ప్రయోజనం ఉండదన్నారు. ఏదైనా సాధించగలను ఎంతవరకైనా పోరాడగలను అని మనల్ని మనం నమ్ముకొని అడుగు వేస్తే విజయం నీ వెంట నడుస్తుందన్నారు. మీరు నూటికి నూరు శాతం విజయం సాధిస్తామని ప్రాణంగా పెట్టుకొని శ్రద్ధగా చదువుతే మీరు కచ్చితంగా ఈ స్కూల్ నుండి ప్రతి ఒక్కరు జీపీఏ సాధించి బయటికి వస్తారన్నారు. జరిగిపోయిన వాటిని గురించి ఆలోచిస్తూ సమయాన్ని వృధా చేసుకోవద్దని విద్యార్థులకు సూచించారు. ప్రతి ఒక్కరూ ఉన్నత శిఖరాలకు ఎదుగుతామనే గోల్ ను ఎంచుకొని ముందుకు నడవండి విజయం నీ వెనుక పరుగులు తీస్తుందన్నారు. విద్యార్థి జీవితంలో కష్టపడి చదువుతే ఏదైనా సాధించాలనే పట్టుదల నీలో ఉంటే కచ్చితంగా ఉన్నత శిఖరాలకు ఎదుగుతారని మీరందరూ సమాజంలో అందరికీ ఆదర్శంగా కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని శివ చంద్ర అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యజమాన్యం ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# తూప్రాన్ వీరాంజనేయ స్వామి ఆలయంలో 41 రోజుల హనుమాన్ దీక్షా ప్రారంభం

**భక్తులకు హనుమాన్ మాలలు వేసిన గురుస్వామి సలాక ఆత్రేయ శర్మ.**

**హనుమాన్ నామస్మరణతో మారుమ్రోగిన పెద్ద చెరువు కట్ట అంజన్న దేవాలయం.**





మెదక్ బ్యూరో/ నగర నిజం తూప్రాన్, మార్చి, 1. మెదక్ జిల్లా తూప్రాన్ చెరువు కట్ట అంజన్న దేవాలయం వద్ద 41 రోజుల హనుమాన్ దీక్షా ను మాలలు వేసి ఆలయ ప్రధాన అర్చకులు సలక ఆత్రేయ శర్మ ప్రారంభించారు. భక్తులకు హనుమాన్ మాలలు వేసి దీక్షా నియమాలు పాటించాలి అని సలాక ఆత్రేయ శర్మ తెలిపారు. మాల ధారణ సమయంలో హనుమాన్ నామస్మరణతో పెద్ద చెరువు కట్ట అంజన్న దేవాలయం మారుమ్రోగింది. వివరాలు ఇలా ఉన్నాయి. తూప్రాన్ పట్టణంలో శ్రీ వీరంజనేయ స్వామి ఆలయంలో శ్రీ ఆత్రేయ శర్మ ఆధ్వర్యంలో హనుమాన్ భక్తులకు హనుమాన్ మండల దీక్షమాలధారణ చేపట్టారు. గత 40 సంవత్సర లుగా ఇక్కడ మలధారణ తో పాటు ఈ ఆలయం వద్దనే మాల విరమణ కార్యక్రమం జరుగుతుంది అని తెలిపారు. భక్తులు కోరిన కోరికలు తీర్చు హనుమాన్ ఆలయం గా ప్రఖ్యాత గాంచినా ఆలయం ఆత్రేయ శర్మ ఆధ్వర్యంలో మాల విరమణ రోజు సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు లక్ష పూలు ఆకు లతో అభిషేకం వేలాది భక్తులకు అన్నదానం నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి పీఠాధిపతులు ప్రజా ప్రతినిధులు చుట్టుపక్కల మండల ప్రజలు భారీ సంఖ్యలో హాజరవుతారు. ఆలయ ప్రాంగణం శోభాయ మానంగా కాషాయ రంగు తో వెలుగొందుతోంది.

# అప్పంపల్లి గ్రామంలో ఐమాక్స్ లైట్ ప్రారంభం



నారాయణపేట,మార్చి 1, (నగర నిజం) నారాయణపేట జిల్లా మరికల్ మండల పరిధిలోని అప్పంపల్లి గ్రామంలో ఎంపీ డికె అరుణ గారి నిధులతో ఇమాక్స్ లైట్స్ ప్రారంభం చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి బూత్ అధ్యక్షులు తిరుపతయ్య ,నర్సిరెడ్డి ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి తిరుపతిరెడ్డి,జిల్లా బిజెపి నాయకులు తిరుపతి రెడ్డి, భాస్కర్ రెడ్డి, రాఘవరెడ్డి గ్రామ యువకులు ఇతర పార్టీ నాయకులు అందరూ పాల్గొనడం జరిగింది.

# పెద్ద షాపూర్‌లో మిస్టరీగా మారిన అఖిల అదృశ్యం

**కుటుంబ తగాదాలతో ఫిబ్రవరి 27న కూతుర్ని తీసుకొని వెళ్లిపోయిన అఖిల**

**పోలీసులకు ఫిర్యాదు చేసిన భర్త రాజేష్**

**మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు**






రాజేంద్రనగర్, మార్చి 1(నగరనిజం ప్రతినిధి):కుటుంబ సభ్యులతో గొడవపడ్డ ఓ వివాహిత తన కూతురితో సహా ఇంట్లో నుండి వెళ్లిపోయి అదృశ్యం కావడం మిస్టరీగా మారింది. దీంతో తన భార్య, కూతురు కనిపించడం లేదంటూ ఆమె భర్త శంషాబాద్ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశాడు. ఈ ఘటన శంషాబాద్ మండలంలోని పెద్ద షాపూర్ గ్రామంలో చోటుచేసుకుంది. శంషాబాద్ రూరల్ ఇన్స్పెక్టర్ నరేందర్ రెడ్డి కథనం ప్రకారం ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని పెద్ద షాపూర్ గ్రామానికి చెందిన రాజేష్ కటికల అఖిల భార్యాభర్తలు. అయితే ఫిబ్రవరి 27వ తేదీన కుటుంబ తగాదాల నేపథ్యంలో అఖిల రాజేష్ తల్లితో గొడవ పడింది. ఈ విషయంలో భార్యాభర్తల మధ్యలో ఘర్షణ చోటుచేసుకుంది. దీంతో భర్త బయటకు వెళ్లిన సమయంలో అఖిల తన కూతుర్ని తీసుకొని బయటికి వెళ్లిపోయింది. అయితే అఖిల తన కూతురితో కలిసి పెద్ద షాపూర్ బస్ స్టాప్ వద్ద కనిపించినట్లు రాజేష్ స్నేహితుడు నవీన్ ఫోన్ చేసి తెలియజేశాడు. అయితే రాత్రి వరకు కూడా అఖిల ఇంటికి చేరుకోకపోవడంతో భార్య బిడ్డల జాడ కోసం బంధువుల ఇళ్లల్లో వెతికాడు రాజేష్. అయినప్పటికీ వారి ఆచూకీ లభించకపోవడంతో శనివారం నాడు శంషాబాద్ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశాడు. గతంలో కూడా ఇంట్లో గొడవ పడ్డప్పుడు అఖిల ఇలాగే బయటకు వెళ్లి తిరిగి వచ్చిందని రాజేష్ పోలీసులకు వివరించాడు. ఈ నేపథ్యంలో భర్త రాజేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ నరేందర్ రెడ్డి ప్రకటించారు. తప్పిపోయిన అఖిల 5.8 ఎత్తు, చామన చాయ రంగు కలిగి ఉంటుందని, ఇంటి నుండి బయటకు వెళ్లిన సమయంలో బ్లాక్ కలర్ డ్రెస్ ధరించి ఉన్నట్లు చెప్పారు. అఖిల తెలుగు మాట్లాడుతుందని, ఎవరికైనా ఏదైనా సమాచారం తెలిస్తే శంషాబాద్ పోలీసులకు తెలియజేయాలని సీఐ నరేందర్ రెడ్డి కోరారు.

# విద్యార్థుల నూతన స్కూల్ క్యాబినెట్ నియామకం, ప్రమాణ స్వీకారం

**సెయింట్ జూడ్స్ హై స్కూల్ పాఠశాలలో నిర్వహణ**

**పాల్గొన్న స్కూల్ విద్యార్థిని విద్యార్థులు**

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న మహిళా పోలీస్ స్టేషన్ సీఐ**


















వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 1 నగర నిజం : 2025-26 విద్యా సంవత్సరానికి ఇన్వెస్టిట్యూర్ సెరేమోనీ డే వేడుకను ఎంతో ఉత్సాహంగా ఘనంగా శనివారం నాడు సెయింట్ జూడ్స్ హై స్కూల్ ప్రిన్సిపల్ పద్మ సమక్షంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వికారాబాద్ జిల్లా మహిళ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శివచంద్ర పాల్గొన్నారు. అతిథులుగా ఫాదర్ డెన్నిస్ భాస్కర్, టీ.రాజారెడ్డి ఇన్యాసమ్మ రిటైర్డ్ టీచర్స్ సెయింట్ జూడ్స్ వికారాబాద్. స్పెషల్ గెస్ట్ లుగా ఉషారాణి సెయింట్ జూడ్స్ ప్రైమరీ పాఠశాల వికారాబాద్, జేస్సీ జోసెఫ్ ఇంచార్జ్ బీఈడీ బీఈడీ సెయింట్ జూడ్స్ పాఠశాల వికారాబాద్. బి అన్నమ్మ, కరస్పాండెంట్, పాల్గొన్నారు. పాఠశాల ప్రిన్సిపల్ పద్మ ముఖ్య అతిథులకు ఘన స్వాగతం పలికారు. తర్వాత సాంప్రదాయపద్ధంగా దీప ప్రజ్వలనచేశారు. సెయింట్ జూడ్స్ పాఠశాలల్లో నియమితులైన ఇన్వెస్టిట్యూర్ సెరేమోనీ విద్యార్థి నాయక సభ్యులను ఉద్దేశించి ప్రసంగిస్తూ ఈ గౌరవనీయమైన పాఠశాల విద్యార్థి నాయకులుగా ఇప్పుడు ఎదుర్కొంటున్న ముఖ్యమైన బాధ్యతలను ప్రిన్సిపల్ నొక్కి చెప్పారు. తర్వాత విద్యార్థులుగా గంభీరమైన ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్నారు. అధికారికంగా ఆదర్శంగా నాయకత్వం వాయించడానికి తమను తాము కట్టుబడి ఉన్నామన్నారు. వారిపై ఉంచబడిన జవాబుదారితనం మరి ఆత్మవిశ్వాసాన్ని సూచిస్తూ కొత్త పాత్రలు మరియు బాధ్యతలు వైపు కవాతు చేస్తున్నప్పుడు సాషేస్, బ్యాడ్జీలు మరియు సంబంధిత జెండాలను వారికి అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మ పరిచయ ప్రయాణంలో వారికి వారి తల్లిదండ్రుల మద్దతు మరియు మార్గదర్శకత్వం ఎల్లప్పుడు ఉంటుందని విద్యార్థులకు గుర్తు చేశారు. పాఠశాల గాయక బృందం వారి సవ్యమైన స్వరాలు మరియు బాధితులను గుర్తుచేస్తూ మరింత గంభీరంగా మారాలని హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు పద్మ అన్నారు. ప్రేరణ అనే అంశంపై స్ఫూర్తిదాయకమైన ప్రసంగం చేయగా దేశాన్ని గౌరవించడం దాని గురించి ఉద్వేగ భరితంగా మాట్లాడి తోటి విద్యార్థుల విధులను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ పీపుల్ లీడర్ గా అబ్దుల్ ఖాదర్, వైస్ స్కూల్ పీపుల్ లీడర్ గా ఎండి అర్మాన్, బాలికల స్పెషల్ లీడర్ బిఈ వాజస్ పిన్ గర్ల్స్ మహిళ వైస్ పీపుల్ లీడర్ గా ఏ. ప్రణవి బాయ్స్ గేమ్ కెప్టెన్ గా మహమ్మద్ జహంగీర్ బాయ్స్ గేమ్స్ వైస్ కెప్టెన్ గా ఏ. తేజస్,గర్ల్స్ గేమ్స్ కెప్టెన్ గా ఎం వైష్ణవి, వైస్ కెప్టెన్ గా పి.శ్రావణి,శామ్ రొక్ బాయ్స్ కెప్టెన్ గా కె.మనోజ్ గౌడ్ శ్యామ్ రొక్ గర్ల్స్ కెప్టెన్ గా బి. సాయి ప్రియ, డాపొడిల్ బాయ్స్ కెప్టెన్ గా కే.సాయి వర్ధన్, దాపొడిల్ గర్ల్స్ క్యాప్టెన్ గా మైరా ఫాతిమా, లోటస్ బాయ్ కెప్టెన్ గా పి సాయి చరణ్, లోటస్ గర్ల్స్ కెప్టెన్ గా ఎం ఎస్తేరు రాణి, రోజ్ బాయ్స్ కెప్టెన్ గా జి.తేజోనిది , రోజ్ గర్ల్స్ కెప్టెన్ గా పి అక్షిత, కల్చరల్ లీడర్ గా ఎం నికిత ఫెమిని, అసిస్టెంట్ కల్చరల్ లీడర్ గా ఏ సంజన. లిటరరీ లీడర్ గా శ్రీ కీర్తి. అసిస్టెంట్ లిటరరీ లీడర్ గా ర్. యోచన మైత్రి. డిస్ప్లే లీడర్ గా మరియా తహసీన్. డిస్ప్లేన్ లీడర్ 2 గా బి వర్ష లను స్కూల్ లీడర్లుగా నియమించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న వికారాబాద్ మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శివచంద్ర మాట్లాడుతూ కొత్తగా నియమితులైన నాయకులకు ప్రోత్సాకరమైన మాటలు చెప్పారు. విద్యార్థి లక్ష్యాలను సాధించే జీవితాలను గడపాలని మరియు మీ ఆశయాలను సాధించే దిశగా కృషి చేయాలని కోరారు. విద్యార్థి ఒక లక్ష్యంతో ఏదైనా కొనసాగిస్తే తప్పక నెరవేరుతుందని ఆయన వివరించారు. తన విద్యార్థి జీవితంలో ఉన్నప్పుడు పడ్డ కష్టాలను విద్యార్థుల ముందు ఉంచారు. లక్ష్యసాధనతో ముందుకెళ్తే ఏదైనా సాధించవచ్చు అని విద్యార్థులలో ఆశాభావాలని నింపారు. విద్యార్థిగా ఉన్నప్పుడే కష్టాన్ని ఇష్టంగా మార్చుకొని చదివితే మీ లక్ష్యాన్ని సాధించవచ్చని అన్నారు. విద్యార్థులుగా ఉన్నతంగా తీర్చిదిద్దడానికి మంచి పాఠశాలను మంచి ఉపాధ్యాయులను ఎన్నుకోవాలని ఆయన విద్యార్థులకు సూచించారు. జీవితంలో సాధించాలనే తపన ఉంటే ఏదైనా సాధించవచ్చు అని శివచంద్ర అన్నారు. రాబోయే పరీక్షల్లో మంచి లక్ష్యసాధన తో సాధన చేసి పరీక్షలు రాసి మంచి మార్కులతో పాస్ అవ్వాలని ఆయన విద్యార్థులను కోరారు. మీ జీవితాలు మీ చేతులే ఉన్నాయి బాగుపడాలన్నా మీరే పక్కదారి పట్టాలన్న మీరే కాబట్టి మంచి ఆలోచనతో మీరు జీవితాలను కొనసాగిస్తే మీ జీవితాలు ఇంకొకరికి ఆదర్శంగా ఉంటాయని ఆయన విద్యార్థులకు తెలిపారు. శ్రమ మీ సంకల్పం అయితే విజయం మీకు బానిసవుతుందని అన్నారు. కాబట్టి ఏదైనా సంకల్పంతో సాధించాలని పట్టుదల మీలో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## వెంకమ్మగూడ గ్రామం శ్రీశ్రీశ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయంలో శివపార్వతుల కల్యాణోత్సవం పాల్గొన్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్




షాద్నగర్ ప్రతినిధి మార్చ్ 1 నగర నిజం ప్రతీ ఏటా జరిపే మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా నందిగామ మండల పరిధిలోని చేగూర్ గ్రామ పరిధిలోని వెంకమ్మగూడ గ్రామపంచాయతీ శివారులోని భ్రమరాంబిక మల్లికార్జున ఆలయం వద్ద శివపార్వతుల కల్యాణం వైభవంగా







నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై కల్యాణం జరిపించిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మరియు వారి సతీమణి అనురాధ దంపతులు. తదనంతరం ధరూరు సోమేశ్వరప్ప మరియు ధరూరు రాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కొత్తూరు మండలం నుండి పలువురు నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు చేగుర్ సింగిల్ విండో చైర్మన్ గొల్లపల్లి అశోక్ స్థానిక మాజీ సర్పంచ్ రజినిత వీరేందర్ గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు మరియు అధ్యక్షులు ధరూరు సతీష్, ఆలయ ప్రధాన అర్చకులు వీరేశం పంతులు, పూజారులు శివానందం, కర్ణాకర్ మల్లికార్జున్, నందిగామ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జంగ నరసింహ, కొత్తూరు మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జే సుదర్శన్ గౌడ్, కొత్తూరు మున్సిపల్ కౌన్సిలర్ హేమ దేవేందర్, మాజీ ఎంపిటిసిలు దేపల్లి కుమార్, కొమ్ము కృష్ణ, నర్సప్పగూడ మాజీ సర్పంచు కావాలి కృష్ణ, చేగూర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మంకాల శ్రీశైలం, ఆవుల శివ శంకర్, ఎం భాస్కర్ గౌడ్, పబ్బే శ్రీశైలం, పబ్బే రవితేజ, బండోనిగూడ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పసుల బుచ్చయ్య, వెంకమ్మగూడ కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండాల సాములయ్య, గుండాల, వేణుగోపాల్, చిర్ర నరసింహ, బండ మల్లేష్, మొగిలిగిద్ద దేవేందర్ గౌడ్, బుయ్యాని సతీష్ గౌడ్, బుగ్గ సాలయ్య, బుగ్గ నరసింహ, బుగ్గ శ్రావణ్, వడ్డే శ్రీను, నవపేట్ రవీందర్ గౌడ్, రాజశేఖర్, వేణుగోపాల్ గౌడ్, డీసీఎం కుమార్, ధరూర్ రాజు, ధరూర్ రమేష్, కుమార్, సుధాకర్ అప్ప, వెంకట్ చారి, మహేష్, యాదయ్య, సురేందర్, బొక్కల యాదయ్య, మల్లపురం విజయభాస్కర్, కొత్తుర్ రాజశేఖర్, కృష్ణయ్య, బంటారం జంగయ్య గౌడ్, గుండాల మల్లేష్, వడ్డే శ్రీనివాస్, కావాలి భీమయ్య, గుండాల అనిల్, మొగిలిగిద్ద రాఘవేందర్ గౌడ్, మొగిలిగిద్ద మురళి గౌడ్, కావలి శంకర్, ఆవుల బుగ్గేష్, ఆర్ ప్రభాకర్ గౌడ్, గ్రామ ప్రజలు, మహిళలు భార్య వచ్చే కళ్యాణం విజయోత్సవం చేసినందుకు చేగురు ఉమ్మడి గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.




## ఘనంగా శివపార్వతుల కళ్యాణం వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎంపీపీ ప్రియాంక శివశంకర్ గౌడ్ దంపతులు




షాద్నగర్ ప్రతినిధి మార్చ్ 1 నగర నిజం నందిగామ మండల పరిధిలోని ఉమ్మడి చేగూర్ గ్రామం వేంకమ్మగూడ గ్రామ శివారులోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయంలో శివ పార్వతుల కళ్యాణం లో వైభవంగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎంపిపి శివ శంకర్ గౌడ్, మాజీ ఎంపీపీ ప్రియాంక శివశంకర్ గౌడ్, తాజా మాజీ సర్పంచ్ బుయ్యాని రజినీత వీరేందర్ గౌడ్, హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంల మాజీ వార్డు సభ్యులు పబ్బే శ్రీశైలం , ఎంపీ గిరి గౌడ్ , భాస్కర్ గౌడ్ , సింగిల్ విండో డైరెక్టర్ బండి మల్లేష్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుగ్గ సలయ్య , చేగుర్ రేషన్ డీలర్ యం శ్రీనివాస్ గౌడ్, యం రాజుగౌడ్ , అన్నారం నర్సింహులు , రఘు గౌడ్ , యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు వెంకట్ చారి , కావాలి ఆంజనేయులు , జగన్ గౌడ్ , అశోక్ , మహేష్ గౌడ్ , కిరణ్ గౌడ్ , బియ్యాన్ని శ్రీకాంత్ , సాయి నాథ్, మళ్లపురం విజయ్ , పబ్బే ప్రవీణ్ ,దల్లి ,రాజేష్ ప్రవన్ , పవన్ , నందు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి




కొల్లాపూర్ మార్చి 1 (నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం)కొల్లాపూర్ మండలం సోమశిల గ్రామానికి చెందిన చెందిన కొల్లాపూర్ తాసిల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ బుక్కా గోవింద్ రెడ్డి సతీమణి బుక్క వనజ రెడ్డిగారు గుండె పోటుతో మరణించారు. మృతుని స్వగృహానికి వెళ్లి వారి పార్థివ దేహానికి పూల మాలలతో నివాళి అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం కొల్లాపూర్ మండలం ఎల్లూరు గ్రామానికి చెందిన ఆటో మల్లేష్ తండ్రి నర్సయ్య అనారోగ్యం తో మరణించగా వారి పార్థిహదేహానికి పూల మాలలతో నివాళి అర్పించిచారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు.

## వైభవంగాశ్రీ పాండురంగ స్వామి దేవాలయ 30వ వార్షికోత్సవ మహోత్సవం

### ఘనంగా శ్రీ రుక్మిణి విఠల్ కళ్యాణ మహోత్సవం దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆలయ ధర్మకర్తలు మేడిశెట్టి జగన్నాథం,చంద్రకళ హాజరైన ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి





నగర నిజం తాండూర్ ప్రతినిధి మార్చి 1 :వికారాబాద్ జిల్లా తాండూర్ పట్టణంలో శ్రీ పాండురంగ స్వామి దేవాలయ 30వ వార్షికోత్సవం సందర్భంగా ఆలయంలో ధర్మకర్తలు మేడిశెట్టి జగన్నాథం చంద్రకళ ఆధ్వర్యంలో శ్రీ రుక్మిణి విఠల్ కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి హాజరై దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకు ముందు నాగరాజు పంతులు ఆధ్వర్యంలో దేవాలయంలో వివిధ కార్యక్రమాలైనా మేలుకొలువు, అభిషేకం, శ్రీ విష్ణు సహస్రనామ జపయజ్ఞము, పల్లకిసేవ, భక్తులకు అన్నదాన వితరణ కార్యక్రమం నిర్వహించారు. భక్త సురేష్ కుమారులు శివ కృష్ణ రామకృష్ణలు పేరిణి శివతాండవం తెలంగాణ రాష్ట్ర నాట్యం ను దేవాలయ ఆవరణలో నాట్య ప్రదర్శనను భక్తులు తిలకించారు. ఈ వార్షికోత్సవ కార్యక్రమంలో శ్రీ పాండురంగ దేవాలయ భక్త బృందం, శ్రీ గాయత్రీ మహిళా భక్త బృందం, శ్రీ మర్రెడ్డిపల్లి భజన మండలి, శ్రీ గీత సత్సంగ్ భక్త బృందం, శ్రీ సాయి భజన భక్త బృందం కోకట్, వారు అధిక సంఖ్యలో భక్తులు ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## విశ్వకర్మ కౌశల్ యోజన పథకం ఆర్జీదారులకు అవగాహన సదస్సు ను జయప్రదం చేయండి

### -రఘువీర్ యాదవ్ కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది



నారాయణపేట, మార్చి ( నగర నిజం ): పాలమూరు పార్లమెంటు పరిధిలోని కేంద్ర ప్రభుత్వ పథకమైన విశ్వకర్మ కౌశల్ యోజన లో దరఖాస్తు చేసుకున్న వారికి మరియు ఇతర కేంద్ర ప్రభుత్వ పథకాలకు దరఖాస్తు చేసుకోవాలనుకున్న పాడి పశు అభివృద్ధి కొరకు కేంద్ర ప్రభుత్వ సూచన మేరకు ఈ నెల 5 తారీఖున బుధవారం నాడు ఉదయం 10 గంటలకు మహబూబ్ నగర్ లోని జిల్లా పరిషత్ హాల్లో అవగాహన సదస్సు జరుగుతుంది. ఇట్టి సదస్సుకు ముఖ్యఅతిథిగా పాలమూరు పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణమ్మ పాల్గొంటారు ఇతర సంబంధిత అధికారుల సలహాలు సూచనలు ఉంటాయి. కావున పీఎం విశ్వకర్మ కౌశల్ యోజన పథకం కింద దరఖాస్తుదారులు పెట్టుకున్న వారు ఇతరేతర కేంద్ర ప్రభుత్వ పథకాలు పశు-పాడి గొర్రెలు మేకల కులవృత్తుల పథకా ల ద్వారా లబ్ధి పొందాల నుకుంటున్న దరఖాస్తు చేసుకోవాలను కుంటున్న వారందరూ కూడా పాల్గొని సదస్సు- ను జయప్రదం చేయాల ని రఘువీర్ యాదవ్ కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## ఉప్పల్ నియోజకవర్గ పరిధిలో కుంటుపడిన అభివృద్ధి



హైద్రాబాద్ మార్చ్ 1 (నగరనిజం న్యూస్) ఉప్పల్ నియోజకవర్గ పరిధిలో అభివృద్ధి పూర్తిగా పడగ వేసిందని పరిస్థితులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడేఉందని చెరువులు ,పార్కులు అభివృద్ధికి , క్రీడా స్థలాల అభివృద్ధికి,పూర్తిగా పడగ వేసిందని ఉప్పల్ శాసనసభ్యులు ఎన్ వి ఎస్ఎస్ ప్రభాకర్ పేర్కొన్నారుఈమేరకు శనివారం జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయం లో కమిషనర్ ఇలంబర్తిని,ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ పాటిల్ ను కలిసి విన్నవించారు. చెరువులు ,పార్కులు అభివృద్ధికి , క్రీడా స్థలాల అభివృద్ధికి,ఇండోర్ స్టేడియం నిర్మాణానికై రోడ్ల నిర్మాణం కొరకు ,విద్యుత్ లైట్ల ఏర్పాటు కొరకు, కమ్యూనిటీ హాళ్ల నిర్మాణానికి , మురికివాడల అభివృద్ధికి కాప్రా , ఉప్పల్, సర్కిల్ పరిధిలో 50 కోట్ల రూపాయల నిధులు కేటాయించాలని కొత్త కాలనీలలో భూగర్భ డ్రైనేజీ ఏర్పాటుకై ప్రణాళికలు రూపొందించాలని ప్రభాకర్ అన్నారు.

## నిజమైన లబ్ధిదారులకి ఇందిరమ్మ ఇళ్లు

### అవగాహనా కార్యక్రమంలో ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి..




నగర నిజం తాండూర్ ప్రతినిధి మార్చ్ 1: నిజమైన లబ్ధిదారులకి ఇందిరమ్మ ఇళ్లు కేటాయించడం జరుగుతుందని తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి అన్నారు. శనివారం తాండూర్ మండల పరిషత్ సమావేశ మందిరంలో చేనిగేస్పూర్, కోనాపూర్ ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..వికారాబాద్ జిల్లా తాండూర్ మండలం చేనిగేస్ పూర్ , కోనాపూర్ గ్రామాల్లో 144 ఇళ్లు రావడం హర్షనీయమని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత గ్యాస్ సిలిండర్, మహిళల ఉచిత ఆర్టీసీ బస్ ప్రయాణం, దేశంలో ఎవరూ చేయలేని విదంగా రుణమాఫీ చేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం రైతులకు రైతు భరోసా ఇస్తుందని అన్నారు. మరోవైపు.. నిజమైన లబ్ధిదారులకి ఇందిరమ్మ ఇళ్లు కట్టించడం జరుగుతుందని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో ప్రజలకు చేసిందేమి లేదని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారాలతో తాండూర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడం జరుగుతుందని వివరించారు. ఒక్క సంవత్సరం కాలంలో ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని.. దేశానికి రోల్ మోడల్ గా తెలంగాణ ముందుందని అన్నారు. అంతకుముందు ఎంపీడిఓ కార్యాలయం ఆవరణలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ మోడల్ హౌస్ పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. పైరవీలకు తావులేకుండా ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందన్నారు. దశల వారీగా ఇండ్ల నిర్మాణానికి రూ.5లక్షలు ఆర్థిక సహాయం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి ఉపాధ్యక్షులు రవిగౌడ్, ఎంపీడిఓ విశ్వ ప్రసాద్, మాజీ పెద్దేముల్ జడ్పిటిసి దారాసింగ్,మాజీ కౌన్సిలర్ ప్రభాకర్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగప్ప, నియోజక వర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అనిల్, మహేష్, ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# తల్లిదండ్రుల పాదపూజ

### ప్రతి ఒక్కరికి తల్లిదండ్రులు దేవునితో సమానం



నారాయణపేట,మార్చి 1,( నగర నిజం ):నారాయణపేట జిల్లాలోని ధన్వాడ మండల కేంద్రంలో క్రాంతి విద్యాలయంలో తల్లిదండ్రుల పాదపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ప్రతి ఒక్కరి జీవితంలో తల్లిదండ్రులు గౌరవించడం పూజించడం వారి యొక్క గొప్పతనం గురించి తెలుసుకోవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నర్సింలు అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల బృందం విద్యార్థులు తల్లిదండ్రులు గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగింది.

# నారాయణ పేటను డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చాలి



నారాయణపేట మార్చి1 (నగర నిజం ):నారాయణపేట జిల్లాలో మాదకద్రవ్యాల నిషేధాన్ని పగడ్బందీగా అమలు చేసి డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చాలని యన్. బుచ్చయ్య తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరో అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరం లో మాదకద్రవ్యాల నిషేధం(యాంటీ నార్కోటిక్)పై ఏర్పాటు చేసిన సమావేశంలో అయన మాట్లాడుతూ... జిల్లాలోని అన్ని పాఠశాలలు,జూనియర్, డిగ్రీ కళాశాలలో యా%శీ%టీ డ్రగ్ కమిటీలను ఏర్పాటు చేయాలని, ఆయా కమిటీల నేతృత్వంలో మాదకద్రవ్యాల నిషేధంపై విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు.జిల్లాలోనీ మాగనూర్ ప్రాంతంలో గంజాయి సాగు జరుగుతుందనే సమాచారం ఉందని, దీనిపై వ్యవసాయ శాఖ అధికారులు రెవెన్యూ, పోలీసు శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కేవలం పోలీసు శాఖ అధికారులే కాకుండా సంబంధిత శాఖల అధికారులు తమ తమ పరిధిలో డ్రగ్స్ నివేదంపై ఎప్పటికప్పుడు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, ఆయా కార్యక్రమాల వివరాలను తెలియ పర్చాలన్నారు. అన్ని శాఖల అధికారులు మాదకద్రవ్యాల నిషేధంపై క్షేత్రస్థాయిలో నిఘా పెట్టాలని అయన ఆదేశించారు. జిల్లాలో గంజాయి సాగును పూర్తిగా నిషేధించాలన్నారు. మాదకద్రవ్యాల నిషేదిత జిల్లాగా నారాయణపేట ను మార్చాలని, అందుకోసం సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని ఈ సందర్భంగా కోరారు. అనంతరం వాల్ పోస్టర్ లను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో డియస్పి లింగయ్య, ఆర్డీఓ రాంచందర్, జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్, డియిఓ గోవిందా రాజన్, ఆర్టీఓ మేఘ గాంధీ, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ ఆర్ డిజి స్కూల్లో ఆకట్టుకున్న సైన్స్ ఫేయిర్


### విద్యార్థుల ప్రతిభను అభినందించిన స్కూల్ జోనల్ ఇంచార్జ్ సుచరిత, ప్రిన్సిపల్ నలంద

### విద్యార్థులు మెదడుకు పని చెప్పాలన్న స్కూల్ జోనల్ ఇన్చార్జ్ సుచరిత














రాజేంద్రనగర్, మార్చి 1(నగరనిజం ప్రతినిధి):విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసే లక్ష్యంతో రంగారెడ్డి జిల్లా మున్సిపాలిటీ పరిధిలోని ఎస్ ఆర్ డిజీ స్కూల్ లో నిర్వహించిన సైన్స్ ఫెయిర్ ఆకట్టుకుంది. విద్యార్థుల వైజ్ఞానిక ప్రదర్శనను తిలకించడానికి వారి తల్లిదండ్రులతో పాటు కాలనీవాసులు ఎస్ ఆర్ డి జి స్కూల్ కు క్యూ కట్టారు. మరోవైపు వైజ్ఞానిక ప్రదర్శన లో విద్యార్థుల ప్రతిభను ఎత్తగానో మెచ్చుకున్నారు ఎస్ ఆర్ డి జి స్కూల్ జోనల్ ఇంచార్జ్ సుచరిత, స్కూల్ ప్రిన్సిపాల్ నలంద. విద్యార్థుల ప్రతిభను వెలికి తీసే లక్ష్యంతో శనివారం నాడు శంషాబాద్ మున్సిపాలిటీ పరిధి మధురానగర్ లోని ఎస్ ఆర్ డి జి స్కూల్లో విద్యార్థుల చేత వైజ్ఞానిక ప్రదర్శనను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వివిధ తరగతులకు చెందిన చిన్నారి విద్యార్థులు తమ నైపుణ్యంతో తయారుచేసి ప్రదర్శించిన వైజ్ఞానిక ప్రదర్శన అందర్నీ విశేషంగా ఆకట్టుకుంది. చిన్నారులు ప్రదర్శించిన వైజ్ఞానిక ప్రదర్శన తిలకించడానికి వారి తల్లిదండ్రులతో పాటు మధురానగర్ కాలనీవాసులు ఎస్ ఆర్ డి జి స్కూల్ కు క్యూ కట్టారు. దీంతో స్కూల్ సందడిగా మారింది. మరోవైపు సైన్స్ ఫెయిర్ ప్రదర్శనలో విద్యార్థుల ప్రతిభను స్కూల్ జోనల్ ఇంచార్జ్ సుచరిత తోపాటు ప్రిన్సిపాల్ నలంద ఎంతగానో ప్రశంసించారు. విద్యార్థులు బాల్య దశ నుండే తమ మెదడుకు పని పెట్టాలని ఈ సందర్భంగా స్కూల్ జోనల్ ఇంచార్జ్ సుచరిత దిశా నిర్దేశం చేశారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు వాటర్ బాటిల్స్ పంపిణీ



కూకట్పల్లి మార్చ్ 01,(నగర నిజం ప్రతినిధి నగేష్) :ఆల్విన్ కాలనీ మండల పరిషత్ పాఠశాల విద్యార్థులకు స్థానికులు శనివారం వాటర్ బాటిల్స్ అందజేశారు. అల్విన్ కాలనీ నివాసి సంతోష్ కుమారుని పుట్టినరోజు సందర్భంగా పాఠశాల విద్యార్థులకు వాటర్ బాటిల్స్ ఇచ్చారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని బాటిల్స్ ఇచ్చినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రఘునాథ్ రెడ్డి, వెంకట్, సురేందర్ పాల్గొన్నారు.

# ఉత్తమ విద్యార్థులకు ఉగోరా అవార్డులు

### అత్యుత్తమ (అంద) విద్యార్థినికి ఉగోరా అవార్డు (నగదు పారితోషకం)

### మెరిట్ విద్యార్థిని కే. దివ్యకు అందజేసిన ప్రజా ఆలోచన వేదిక అధ్యక్షుడు విద్య వెంకట్

### మిర్యాలగూడలో బి కిరణ్ కు నగదు బహూకరణ





కూకట్ పల్లి మార్చ్ 01(నగర నిజం ప్రతినిధి నగేష్) :ప్రజా ఆలోచన వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు ఉప్పల గోపాలరావు (ఉగోరా) జన్మదినం సందర్భంగా ఇద్దరు మెరిట్ విద్యార్థులకు నగదు పారితోషకానంద చేశారు. ఇంటర్, డిగ్రీ ప్రభుత్వ కళాశాలలో చదువుతూ అత్యుత్తమ మార్కులు సాధించిన ఇద్దరు విద్యార్థులకు ప్రజా ఆలోచన వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు ఉప్పల గోపాలరావు (ఉగోరా) నగదు అవార్డులు అందజేశారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల కూకట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పొలిటికల్ సైన్స్ చదువుతున్న బి.ఏ లో ఉత్తమ మార్కులు సాధించిన కే,దివ్యకు ప్రజా ఆలోచన వేదిక అధ్యక్షులు విద్య వెంకట్ కళాశాల ప్రిన్సిపాల్ అలివేలు మంగమ్మ లు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థినికి నగదు పారితోషికానందించిన ప్రజా ఆలోచన వేదిక ను అభినందించారు. విద్యార్థులను ఈ విధంగా ప్రోత్సహించినట్లయితే మరింతగా రాణిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో పొలిటికల్ సైన్స్ ఇన్చార్జ్ డాక్టర్ నాగుల వేణు మాట్లాడుతూ, కంటి చూపు సరిగా లేకపోయినా సాధారణ విద్యార్థుల కంటే అత్యధిక మార్పులు సాధించిన కే, దివ్య మిగతా విద్యార్థులు అందరికీ ఆదర్శం అన్నారు. ప్రజా ఆలోచన వేదిక అధ్యక్షులు విద్య వెంకట్ మాట్లాడుతూ, ప్రజా ఆలోచన వేదిక గత 48 సంవత్సరాలుగా అనేక సామాజిక కార్యక్రమాలు నిర్వహించుకుంటూ వస్తుందని అందులో భాగంగానే ఉత్తమ మార్కులు సాధించిన పేద విద్యార్థులను ప్రోత్సహించడానికి ఉప్పల గోపాలరావు (ఉగోరా) పేరిట నగదును అందజేయడం జరుగుతుందని వివరించారు. భవిష్యత్తులో మా ప్రజా ఆలోచన వేదిక సమాజంలో నెలకొన్న అసమానతలను రూపుమాపేందుకు కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపక బృందం కే,దివ్య ను ప్రత్యేకించి అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ఆలోచన వేదిక సభ్యులు సముద్రాల కిరణ్, కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కరుణాకర్ అకాడమీ కోఆర్డినేటర్ సాయి కొండలు, ఐక్యుఏసి కోఆర్డినేటర్ ఏ.వి శర్మ, అధ్యాపకులు జలీల్, ప్రవీణ్ రెడ్డి., పద్మా, మంజుల, , గోపాల్, డాక్టర్ లక్ష్మణ్, ఉషారాణి, దశమ్మ విద్యార్థిని విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

### మిర్యాలగూడలో...

ఉప్పల గోపాలరావు స్వస్థలమైన మిర్యాలగూడలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అత్యుత్తమ మార్కులు సాధించిన బి. కిరణ్ కు 5000 నగదు పారితోషకం అందించారు. కార్యక్రమంలో మిర్యాలగూడ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రేపాల శ్రీనివాస్, ప్రజా ఆలోచన వేదిక ప్రతినిధి పందిరి శేఖర్, అధ్యాపక బృందం మాధవి, జోత్న, జి సంధ్యారాణి, కే, అరుణ, కే. సత్యనారాయణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# 13వ ఓపెన్ తైక్వాండో ఛాంపియన్ షిప్ టోర్నమెంట్

### మార్చ్ 1, 2న హైద్రాబాద్ కోట్ల విజయ భాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియంలో






నగర నిజం తాండూర్ ప్రతినిధి మార్చ్ 1::వికారాబాద్ జిల్లా తాండూర్ పట్టణం శివం గ్రామర్ తైక్వాండో ఇన్స్టిట్యూట్ జిల్లా తైక్వాండో అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ మాస్టర్ మనోహర్ ఆధ్వర్యంలో 20 మంది తైక్వాండో క్రీడాకారులు హైదరాబాద్ లో నిర్వహించే 13వ ఓపెన్ తైక్వాండో ఛాంపియన్ షిప్ టోర్నమెంట్ శ్రీ కోట్ల విజయ భాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియంలో పాల్గొన్నారు. ఈ టోర్నమెంట్ లో విజయం సాధించిన క్రీడాకారులకు మెడల్స్ అందించడం జరిగింది. వారి పేర్లుప్రాణబ్ కుమార్ బంగారు పతకం,అభిలాష్ బ్రౌంజ్ మెడల్, మణికంఠ బ్రౌంజ్ మెడల్, నరేష్ బ్రౌంజ్ మెడల్, అబ్బు బ్రౌంజ్ మెడల్ సాధించారని మాస్టర్ మనోహర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూతైక్వాండో అనేది కొరియన్ యుద్ధకళ అని ఇది పోరాడేందుకు ఆత్మ రక్షణ కోసం ఉపకరిస్తుందని, నేటి సమాజంలో బాలికలకు టైక్వాండో మార్షల్ ఆర్ట్స్ క్రీడ ఎంతగానో ఉపయోగపడుతుంది అని అన్నారు.


# తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ను మర్యాద పూర్వకంగా కలిసిన JCHSL కమిటీ సభ్యులు.

### జర్నలిస్ట్ల సంక్షేమానికీ, అభివృద్ధికి పాటు పడాలని కమిటీ సభ్యులకు గవర్నర్ సూచన.



హైద్రాబాద్.మార్చ్. 1,(నగరనిజం న్యూస్) తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మతో జర్నలిస్ట్ కో ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ కార్యవర్గ సభ్యులు శనివారం రాజ్ భవన్ లో మర్యాద పూర్వకంగా కలిసిన JCHSL కమిటీ సభ్యులు. జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ ఏర్పాటు, దాని కార్యకలాపాలను గవర్నర్ కు సొసైటీ అధ్యక్షుడు బ్రహ్మాండభేరి గోపరాజు వివరించారు. 1964 లో ఏర్పడిన సొసైటీ మూడు కాలనీల ఏర్పాటు, అక్కడ జర్నలిస్టుల సంక్షేమంకోసం సొసైటీ చేస్తున్న పనులను వారికి తెలియజేశారు. అలాగే ఇండ్ల స్థలాల కోసం సుమారు 950 మంది జర్నలిస్టులు వెయిటింగ్ లిస్ట్ లో ఉన్నట్లు చెప్పారు. తెలంగాణలో జర్నలిస్టుల స్థితిగతులు, సుప్రింకోర్టు కేసు, మీడియా పరిస్థితులపై గవర్నర్ అడిగి తెలుసుకున్నారు. జర్నలిస్టుల కాలనీ సంక్షేమ, అభివృద్ధికి పాటు పడాలనీ నూతన కమిటీకి గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ సూచించారు. నూతన కమిటీ చేస్తున్న పనులను అడిగి తెలుసుకుని అభినందించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ కార్యదర్శి ఎం. రవీంద్రబాబు, ఉపాధ్యక్షుడు ఎం. లక్ష్మీనారాయణ, సంయుక్త కార్యదర్శి డా. చల్లా భాగ్యలక్ష్మీ, కోశాధికారి భీమగాని మహేశ్వర్ గౌడ్ పాల్గొన్నారు.

### మహాశివరాత్రి మల్లికార్జున ఆలయం వద్ద ప్రత్యేక పూజలు చేసిన మాజీ వార్డు నెంబర్ గుండాల శోభారాణి రాణి వేణుగోపాల్ దంపతులు



షాద్నగర్ ప్రతినిధి మార్చి 1నగర నిజం నందిగామ మండలం వెంకమ్మగూడ గ్రామంలో ఆలయ పూజారి మల్లికార్జున్, సమక్షంలో భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవాలయంలో శనివారం నాడు మాజీ వార్డు మెంబర్ గుండాల శోభారాణి వేణుగోపాల్ దంపతులు దేవాలయంలో అభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరికీ విజయాన్ని, శాంతిని, సంతోషాన్ని అందించాలని కోరుకున్నట్లు తెలిపారు....

# రక్షణ శాఖ సైన్స్ డే వేడుకలకు శంషాబాద్ శారద విద్యా మందిర్ విద్యార్థులు

**వేడుకలను ప్రారంభించిన రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, డి ఆర్ డి ఓ చైర్మన్ సతీష్ రెడ్డి**

**ఆనందం వ్యక్తం చేసిన శారద విద్యా మందిర్ స్కూల్ కరెస్పాండెంట్ దేవేందర్ రెడ్డి**







రాజేంద్రనగర్, మార్చి 1(నగరనిజం ప్రతినిధి):హైదరాబాద్ గచ్చిబౌలి వేదికగా కేంద్ర రక్షణ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సైన్స్ డే వేడుకల్లో రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లోని శ్రీ శారద విద్యా మందిర్ విద్యార్థులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తోపాటు డీఆర్డీఓ చైర్మన్ సతీష్ రెడ్డి ప్రారంభించిన సైన్స్ డే వేడుకల్లో పాల్గొనేందుకైతమ స్కూల్ విద్యార్థులకు అవకాశం దక్కడం పట్ల శ్రీ శారద విద్యా మందిర్ స్కూల్ కరస్పాండెంట్ మల్ రెడ్డి దేవేందర్ రెడ్డి ఆనందం వ్యక్తం చేశారు. డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ మరియు ఏరోనాటికల్ సొసైటీ ఆఫ్ ఇండియా, అబ్దుల్ కలాం ఇన్స్టిట్యూట్ ఆఫ్ యూత్ ఎక్సలెన్స్ ఆధ్వర్యంలో గచ్చిబౌలి స్టేడియంలో ఈ సైన్స్ డే వేడుకలకు శ్రీకారం చుట్టారు. మూడు రోజులపాటు జరగనున్న సైన్స్ డే వేడుకలను కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. అయితే సైన్స్ డే వేడుకల్లో పాల్గొనేందుకు శంషాబాద్ లోని శ్రీ శారద విద్యా మందిర్ స్కూల్ విద్యార్థులకు అవకాశం లభించింది. ఇందుకోసం ప్రత్యేక ఆహ్వానం అందడంతో విద్యార్థులు ఈ వేడుకలకు హాజరయ్యారు. వికసిత్ భారత్ లక్ష్యంగా విద్యార్థుల్లో బాల్య దశ నుండే శాస్త్ర సాంకేతిక విజ్ఞాన పట్ల అవగాహన కల్పించడానికి విజ్ఞాన్ వైభవ్ 2025 ను నిర్వహిస్తున్నట్లుగా డిఆర్డిఓ చైర్మన్ సతీష్ రెడ్డి ప్రకటించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మార్గ నిర్దేశంతో విజన్ 2047 లక్ష్యంగా పనిచేస్తున్నట్లు కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ ప్రకటించారు. ఇందుకోసం పరిశోధన, పరిశీలన, వికాసం తో పాటు విశ్వాసం తో కూడిన యువతను తయారు చేయాలనే ప్రధాన సంకల్పంతో విజన్ 2047 లక్ష్యాన్ని నిర్దేశించుకున్నట్లు రాజ్ నాథ్ సింగ్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా రక్షణ రంగంలో స్వయం సమృద్ధి సాధించడం ద్వారా ఆవిష్కరించిన వివిధ రాడార్లు, మిస్సైల్స్, యుద్ధ ట్యాంకులు, వాయు సేన, రక్షణ శాఖ, మరియు నావికా దళానికి సంబంధించిన వివిధ ప్రదర్శనలను విద్యార్థులు తిలకించారు.

### చారిత్రక అదృష్టం - మల్ రెడ్డి దేవేందర్ రెడ్డి

కేంద్ర రక్షణ శాఖ ఆధ్వర్యంలో గచ్చిబౌలి స్టేడియం వేదికగా నిర్వహించిన సైన్స్ డే వేడుకల్లో పాల్గొనే అవకాశం తమ విద్యార్థులకు లభించడం పట్ల శంషాబాద్ శ్రీ శారద విద్యా మందిర్ స్కూల్ కరస్పాండెంట్ మల్ రెడ్డి దేవేందర్ రెడ్డి ఆనందం వ్యక్తం చేశారు. ఇది తమకు లభించిన చారిత్రక అదృష్టంగా భావిస్తున్నట్లు ప్రకటించారు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో శాస్త్రవేత్తలు రూపొందించిన మిస్సైల్స్, శాటిలైట్ల తో పాటు ఇతర రక్షణ శాఖకు సంబంధించిన ఉత్పత్తులను తమ స్కూల్ విద్యార్థులు స్వయంగా తిలకించే అదృష్టం తగ్గడం అదృష్టంగా భావిస్తున్నట్లు దేవేందర్ రెడ్డి పేర్కొన్నారు. మరోవైపు విజ్ఞాన్ వైభవ్ 2025 ప్రదర్శనను తిలకించడానికి తమ స్కూల్ విద్యార్థులకు ప్రత్యేక ఆహ్వానం లభించడం పట్ల శారదా విద్యా మందిర్ స్కూల్ ప్రిన్సిపాల్ ఫాతిమా, స్కూలు ఉపాధ్యాయులు మనిషా, రెబెకా హర్షం వ్యక్తం చేశారు.



మెదక్ బ్యూరో/ నగర నిజం :మెదక్ పట్టణంలో మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ విస్తృతంగా పర్యటించి పట్టణంలో రాబోయే పలు అభివృద్ధి కార్యక్రమాల స్థలాలను పరిశీలించారు. ఎప్పటికప్పుడు మున్సిపల్ సిబ్బంది ప్రజలతో మమేకమై వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని మున్సిపల్ అధికారులకు ఆదేశించారు. రోడ్లు, డ్రైనేజీలు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని, రోడ్ల పైనఎక్కడ కూడా చెత్త కనిపియ్యకుండా చూడాలని మున్సిపల్ సిబ్బందిని సూచించారుఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి -జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

**నిర్వహణపై జిల్లా అధికారులతో టెలి కాన్ఫరెన్స్.**



మెదక్ బ్యూరో/నగర నిజం:మార్చి 5వ తేదీ నుండి మార్చ్ 25 వరకు జరగనున్న ఇంటర్ పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తయినట్లు జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి తెలిపారు. శనివారం జిల్లా అధికారులతో ఇంటర్ పరీక్షల నిర్వహణపై టెలికాన్ఫరెన్స్ లో మాట్లాడారు. ఆయా మండలాలలోని ఇంటర్ పరీక్ష కేంద్రాలు పరీక్షల నిర్వహణకు చేసిన ఏర్పాట్లపై కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఆర్డీవోలు తమ పరిధిలోని సెంటర్లను పరిశీలించాలని కలెక్టర్ ఆదేశించారు. పరీక్షా కేంద్రాలలో మొబైల్ ఫోన్లు అనుమతి లేదన్నారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థుల మొబైల్ ఫోన్లో భద్రపరిచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో 54 పరీక్ష కేంద్రాలలో ఇంటర్ పరీక్షలు జరగనున్నట్లు తెలిపారు ఇంటర్మీడియట్ అధికారులు, పోలీస్, రెవెన్యూ అధికారులతో నూ, సంబంధిత జిల్లా అధికారులు సమన్వయం చేసుకోవాలన్నారు. ఇన్విజిలేటర్ లకు కూడా సెల్ఫోన్ అనుమతి లేదన్నారు. చీఫ్ సూపర్డెంట్, డిపార్ట్మెంటల్ అధికారులు ఈ విషయంలో గట్టి చర్యలు తీసుకోవాలని సూచించారు. పరీక్షా కేంద్రాలలో సెల్ ఫోన్ వినియోగించినట్లు తెలిస్తే కఠిన చర్యలు తీసుకోనున్నట్లు కలెక్టర్ తెలిపారు. పరీక్షా కేంద్రాలలో మహిళా విద్యార్థులను తనిఖీ చేయడానికి ప్రత్యేక ఎంట్రీ ఏర్పాటు చేయాలన్నారు. సిసి కెమెరాలు నీడలో పరీక్షలు నిర్వహించాలన్నారు. అన్ని పరీక్షా కేంద్రాలకు,విద్యుత్, సానిటేషన్ ఇతర మౌలిక వస్తువులు కల్పించాలన్నారు. పరీక్షా కేంద్రాల్లో మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు. ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు ఇతర అత్యవసర మందులు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ప్రశాంత వాతావరణంలో ఇంటర్ పరీక్షలు జరిగేలా ఇంటర్మీడియట్ విద్యాధికారులు, ఆయా డివిజన్ ల ఆర్డీవోలు ఇతర జిల్లా స్థాయి అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు. విద్యార్థులకు సమస్యలు ఎదుర్కాకుండా అవసరమైన అన్ని రకాల చర్యలు చేపట్టాలని ప్రశాంత వాతావరణంలో ఇంటర్ పరీక్షలు జరిగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు కలెక్టర్ సూచించారు.

# 'విద్యార్థులకు స్టేషనరీ కిట్స్ పంపిణీ'



ఇబ్రహీంపట్నం, మార్చి 1 ( నగరనిజం ) : ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని ఎలిమినేడు గ్రామ ప్రాథమిక పాఠశాల హరిజన వాడలో ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న కలమండల శ్రీనివాస్ యొక్క కుమార్తె కలమండల భవిష్య తన పుట్టినరోజును పురస్కరించుకుని శనివారం పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్, డ్రాయింగ్ బుక్స్, జీవితచరిత్ర పుస్తకాలు, పెన్నులు, స్కేల్స్, స్టేషనరీ కిట్స్, తదితర వస్తువులను అందజేశారు. స్వీట్స్ పంచడంతో పాటు విద్యార్థులకు మంచి భోజనం ఏర్పాటు చేసి విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. సహాయం చేయాలనే ఆలోచన విద్యార్థుల్లో చిన్ననాటి నుండే కలగాలని, ప్రతి ఒక్కరితో స్నేహ,భావంతో మెలగాలని పాటశాల ప్రధానోపాధ్యాయులు కలమండల శ్రీనివాస్ తెలిపారు. చిన్నతనంలోనే మానవత్వం చాటిన భవిష్యను గ్రామస్థులు అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సంతోషిని, అంగన్వాడి టీచర్ ప్రేమలత, పాటశాల సిబ్బంది సుగుణమ్మ, నీలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# అట్రాసిటీ కేసులను త్వరితగతిన పరిష్కరించాలి

**ఎస్సీ, ఎస్టీ కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య**

**ఎస్సీ, ఎస్టీల సమస్యలపై సమీక్ష సమావేశం**



ఇబ్రహీంపట్నం, మార్చి 1 ( నగరనిజం ) : రంగారెడ్డి జిల్లాలో అట్రాసిటీ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య జిల్లా యంత్రాంగానికి సూచించారు. శనివారం జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, డిసిపిలు శ్రీనివాస్, సునీతల ఆధ్వర్యంలో రాష్ట్ర ఎస్సి, ఎస్టి కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య జిల్లా ఆధ్వర్యంలో పోలీసు, రెవెన్యూ అధికారులు, ఎస్సి, ఎస్టి అభివృద్ధి, సంక్షేమ శాఖల అధికారులు, కుల సంఘాల నాయకులతో ల్యాండ్, అట్రాసిటీ కేసులలో పురోగతి, ఎస్సీ, ఎస్టీలు ఎదుర్కొంటున్న సమస్యలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ... జిల్లాలో పెండింగ్లో ఉన్న ఎస్సి, ఎస్టి అట్రాసిటీ కేసులను త్వరితగతిన పరిష్కరించేందుకు చొరవ చూపాలన్నారు. అన్ని రకాల పెండింగ్ కేసులను నెల రోజుల్లో పరిష్కరించాలన్నారు. ఎస్సీ, ఎస్టీలు, ఇతర అణగారిన వర్గాల ప్రజలను ఇబ్బందులకు గురిచేసే గ్రామాభివృద్ధి కమిటీలను ఎంతమాత్రం ఉపేక్షించబోమని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కమిషన్ చైర్మన్ వెంకటయ్య కలెక్టర్, సీపీలకు సూచించారు. పోలీస్ స్టేషన్లలో ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానం పక్కాగా అమలు జరిగేలా చూడాలని, ఎస్సీ,ఎస్టీలకు న్యాయం జరిగేలా రెవెన్యూ, పోలీసు అధికారులు, సిబ్బంది పని చేయాలని సూచించారు. అధికారులు ఎస్సి, ఎస్టి గురుకుల పాఠశాలలను వసతి గృహాలను తరచు తనిఖీలు చేయాలని విద్యార్థులకు నాణ్యమైన భోజనం మెరుగైన విద్యను అందించేలా అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఎస్సి, ఎస్టిలకు వేధింపులకు గురిచేసే అధికారులపై కఠిన చర్యలు కమిషన్ తరపున తీసుకున్నట్టు తెలిపారు. ఎక్కడైనా ఎస్సీ, ఎస్టీలకు సమస్యలు ఎదురైతే అక్కడికి కమిషన్ వెళ్లి వారి సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఎస్సి, ఎస్టిలకు సంబంధించిన అన్ని రకాల కేసులను మార్చి నెలాఖరులోగా పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని ప్రతి నెల రోజులకు ఒకసారి ఎస్సి, ఎస్టి సమస్యలపై అధికారులు సమీక్ష సమావేశం నిర్వహించేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్, ఎస్పీలకు, ఎస్సీ కమిషన్ చైర్మన్ సూచించారు. జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి మాట్లాడుతూ... భూమి సమస్యలపై ఆర్డీవోలతో ఎంక్వయిరీ చేయించి ఎస్సి, ఎస్టిలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎస్సి, ఎస్టిల సంక్షేమం కోసం జిల్లాలో చేపట్టిన కార్యక్రమాలు వసతి గృహాల సమస్యల కోసం పరిష్కారం కోసం చేపట్టిన కార్యక్రమాలను జిల్లా కలెక్టర్, ఎస్సి, ఎస్టి కమిషన్ చైర్మన్ కు వివరించారు. జిల్లాలో ఉన్న సమస్యలు 31 మార్చి లోగా పూర్తి చేస్తామని తెలిపారు. సమీక్షలో ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు రాంబాబు నాయక్, లక్ష్మీనారాయణ, రేణిగుంట ప్రవీణ్, నీలాదేవి, జిల్లా శంకర్, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి రామరావ్, గిరిజన సంక్షేమ శాఖ అధికారి రామావేశ్వరి దేవి, జిల్లా అధికారులు, ఆర్డీఓలు, తహాసిల్దారులు, మున్సిపల్ కమిషనర్లు, కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ ధరణి దరఖాస్తులను పరిష్కరించాలి

**ప్రభుత్వ భూములు కబ్జాలకు గురికాకుండా రక్షించాలి**

**అధికారులకు జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ఆదేశాలు**



ఇబ్రహీంపట్నం, మార్చి 1 ( నగరనిజం ) : పెండింగ్ ధరణి దరఖాస్తులను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు. జిల్లాలోని ప్రభుత్వ భూములు కబ్జాలకు గురికాకుండా రక్షించాలన్నారు. శనివారం జిల్లా సమీకృత సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో పెండింగ్ ధరణి సమస్యల పరిష్కారంపై, ప్రభుత్వ భూముల పరిరక్షణకై జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, సెక్షన్ సూపరిటెండెంట్స్, ఆర్డీఓలు, ఎమ్మార్వోలతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రస్తుతం పెండింగులో ఉన్న ధరణి దరఖాస్తులను పరిష్కరించే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ధరణి దరఖాస్తుల పరిష్కారానికి వివిధ మాడ్యూల్స్ కింద దాఖలైన దరఖాస్తులను తొందరగా పరిష్కారించాలని సంబంధిత అధికారులకు సూచించారు. రోజు వారీగా లక్ష్యాన్ని నిర్ణయించుకోని ఈ నెల 15వ తేదీ లోపు పెండింగ్ లేకుండా పూర్తి స్థాయిలో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని ప్రభుత్వ భూములు కబ్జాలకు గురికాకుండా డివిజన్ల పరిధిలోని ప్రభుత్వ భూములపై ఆర్డీఓ, తహాశీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, సర్వే ల్యాండ్ అధికారులు, ఇరిగేషన్ అధికారులతో కలిసి ప్రభుత్వ భూములను కాపాడేందుకు 15 రోజుల డ్రైవ్ నిర్వహించాలన్నారు. ప్రతి రోజు అధికారులు క్షేత్రస్థాయిలో సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించే దిశగా అధికారులు ముందుకెళ్ళాలన్నారు. ప్రభుత్వ భూములను పరిరక్షించే బాధ్యత కూడా మన అధికారులపైనే ఉందని అన్నారు. ప్రభుత్వ భూములు అక్రమణలు జరగకుండా నివారణ చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. భూములను స్పెషల్ డ్రైవ్ లోనే సర్వే నిర్వహించి, ప్రభుత్వ భూములను గుర్తిస్తూ రాతి కడీలను, సూచిక బోర్డులను, కంచెలు ఏర్పాటు చేస్తే ఆక్రమణకు గురు కాకుండా కాపాడగలుగుతామని సూచించారు. ఆర్డీఓలు క్షేత్రస్థాయిలో పశీలించి నివేదికలు తయారు చేయాలని అన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా పని చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురి కాకుండా సంబంధిత అధికారులు అందరు సమిష్టిగా పని చేయాలని, అప్పుడే జిల్లాలోని ప్రభుత్వ భూములను కబ్జాలకు గురి కాకుండా కాపాడగలమని ఆదేశించారు. సమావేశంలో కందుకూర్ ఆర్డీఓ జగదీశ్వర్ రెడ్డి, ఇబ్రహీంపట్నం ఆర్డీఓ అనంతరెడ్డి, చేవెళ్ళ ఆర్డీఓ చంద్రకళ, మండల తహాసీల్దారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ ముబారక్

**ఇన్ముల్ నర్వ మైనార్టీ యువ నాయకుడు సయ్యు ద్ రషీద్**



షాద్నగర్ ప్రతినిధి మార్చ 1 నగర నిజం నేటి నుండి రంజాన్ మాసం ప్రారంభమవుతున్న దృష్ట్యా 30 రోజుల పాటు ఉపవాస దీక్షలను ముస్లిం సోదరులు కొనసాగించనున్నారని ఈ సందర్భంగా ఎలాంటి సంఘటనలకు తావు లేకుండా ప్రశాంత వాతావరణంలో దీక్షలు కొనసాగించుకోవాలని ఆ అల్లా దయ అందరిపై చల్లగా ఉండాలనిఇన్ముల్ నర్వ మైనార్టీ యువ నాయకుడు సయ్యద్ రషీద్, కోరారు. శనివారం రంజాన్ చంద్రవంక దర్శనంతో రంజాన్ మాసం ప్రారంభం కాబోతుందని ఇక నేటి నుండి ముస్లిం ప్రజలు నియమ నిబంధనలతో ఆధ్యాత్మిక కార్యక్రమాలను తలమునకులే ఉంటారని అన్నారు. ఈ రంజాన్ మాసం అందరికీ మంచి జరగాలని ప్రతి ఒక్కరూ కలిసి మెలిసి పండగ సామరస్యతను కాపాడాలి అదేవిధంగా ఐక్యతగా నెలరోజుల పాటు రంజాన్ మాసాన్ని ఆధ్యాత్మికంగా ఆస్వాదించాలని ఆయన కోరారు. నియోజకవర్గ ప్రజలకు రంజాన్ మాస శుభాకాంక్షలు ఈ సందర్భంగా ఇన్ముల్ నర్వ మైనార్టీ యువ నాయకుడు సయ్యద్ రషీద్, తెలియజేశారు..

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
**RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE**


నగరనిజం

2 ఆదివారం,మార్చి,2025

# యువతకు ఉద్యోగ, అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి

**యువతీ, యువకులు జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి**

**భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి**



ఇబ్రహీంపట్నం, మార్చి 1 ( నగరనిజం ) : యువతకు ఉద్యోగ, అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు భువనగిరి ఎంపీ చామాల కిరణ్ కుమార్ రెడ్డి తెలిపారు. శనివారం టాస్క్ ఆధ్వర్యంలో సుమారు 30 కంపెనీలతో బొంగులూర్ సమీపంలోని ప్రమీదా గార్డెన్ లో ఎంఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహించారు. ఈ జాబ్ మేళాకు భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి హాజరై మాట్లాడారు... ఇబ్రహీంపట్నం నియోజకవర్గ నిరుద్యోగులకు చక్కటి సువర్ణ అవకాశం అన్నారు. తెలంగాణ తెచ్చుకున్నదే నీళ్ళు, నిధులు నియమాకాల కోసమన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నిరుద్యోగుల కోసం స్కిల్ యూనివర్సిటీ ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. కుటుంబంలో ఒక ఉద్యోగం వస్తే ఆ కుటుంబం మొత్తం ఆనందంగా ఉంటుందన్నారు. జాబ్ మేళాను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. నియోజకవర్గ యువత కోసం 30 కంపెనీల ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేసిన మల్ రెడ్డి అభిషేక్ రెడ్డిని అభినంధించారు. భవిష్యత్తులో ఇలాంటి జాబ్ మేళాలను మరిన్ని నిర్వహించాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ... టాస్క్ ద్వారా 30 కంపెనీలలో 3 వేల పై చిలుకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం అభినందనీయమన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఫార్మాసిటీ ప్రాంతంలో ఫోర్త్ సిటీ ఏర్పాటు కోసం కంకణబద్ధులై పనిచేస్తున్నారని తెలిపారు. నిరుద్యోగం అనే మాటను రూపుమాపేందుకు సీఎం రేవంత్ రెడ్డి అనునిత్యం కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఇలాంటి జాబ్ మేళాను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకుని, తద్వారా ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. అనంతరం 30 వేల కంపెనీల ప్రతినిధులను తీసుకొచ్చి, ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేసిన మల్ రెడ్డి అభిషేక్ రెడ్డిని ప్రత్యేకంగా అభినంధించారు. అనంతరం ఎంపికైన వారికి నియామక పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు లక్ష్మీపతి గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ గురునాథ్ రెడ్డి, టీపీసీసీ సెక్రెటరీ కొత్తకుర్మ శివకుమార్, తుర్కయంజాల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొత్తకుర్మ మంగమ్మ, పీఏసీఎస్ చైర్మన్ పాండురంగారెడ్డి, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వేదిరే సికిందర్ రెడ్డి, ఛామ అనుకిరణ్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎంఆర్ఆర్ ఫౌండేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి ఈవీ గో కార్ట్ డిజైన్ చాలెంజిలో మెరిసిన గురునానక్ విద్యార్థులు




ఇబ్రహీంపట్నం, మార్చి 1 ( నగరనిజం ) : ప్రతిష్టాత్మక 12వ జాతీయ గోకార్ట్ డిజైన్ ఛాలెంజ్ లో ఎలక్ట్రిక్ వెహికల్ (ఎలక్ట్రిక్ వెహికల్స్ ) విభాగంలో రన్నరప్ స్థానాన్ని సాధించడం ద్వారా గురునానక్ విద్యాసంస్థల మెకానికల్ ఇంజినీరింగ్ విద్యార్థులు మరోసారి తమ సాంకేతిక నైపుణ్యాన్ని, వినూత్న ప్రతిభను ప్రదర్శించారు. కోయంబత్తూరులోని కారీ మోటార్ స్పీడ్ వేలో ఐఎస్ ఈ మోటార్ స్పోర్ట్స్, ఉత్తరప్రదేశ్ నిర్వహించిన ఈ పోటీల్లో దేశవ్యాప్తంగా 80 ఉత్తమ ఇంజినీరింగ్ కళాశాలలు పాల్గొనగా, కోయంబత్తూరులోని కుమారగురు కాలేజ్ ఆఫ్ టెక్నాలజీకి చెందిన ఈజీ రేసింగ్ టీమ్ విజేతగా నిలిచింది. ఈవీ గో-కార్ట్ హై-పెర్ఫార్మెన్స్ మోటార్ కంట్రోలర్ ను కలిగి ఉంది, ఇది 4.8 కిలోవాట్ల డిశ్చార్జ్ శక్తిని అందిస్తుంది. విద్యార్థుల అంకితభావం, చాతుర్యం, ఇన్నోవేషన్ ఆధారిత విద్యకు సంస్థ ఇస్తున్న ప్రాధాన్యానికి ఈ అసాధారణ విజయానికి నిదర్శనం. గురునానక్ విద్యాసంస్థల వైస్ చైర్మన్, గురునానక్ విశ్వవిద్యాలయం కులపతి సర్దార్ గగన్ దీప్ సింగ్ కోహ్లీ, గురునానక్ విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్, గురునానక్ విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్. హెచ్. ఎస్. సైనీ, డైరెక్టర్ డాక్టర్. సంజీవ్ శ్రీవాస్తవ, ప్రిన్సిపాల్ డాక్టర్. కె వెంకటరావు, డాక్టర్ ఎస్ శ్రీనాథ రెడ్డి, డైరెక్టర్డీ, డాక్టర్న్ పి పార్థసారధి, జాయింట్ డైరెక్టర్, డీన్ అకడమిక్స్ డాక్టర్. ఎస్ .పి. యాదవ్, మెకానికల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి డాక్టర్. బి. విజయకుమార్ తదితరులు జాతీయ వేదికపై అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు. విజేతలను అభినందించడంతో పాటు విద్యార్థుల అసాధారణ విజయాల పట్ల తమ సంతోషాన్ని వ్యక్తపరుస్తూ వారికి పారితోషకాలను అందచేశారు.ం

# మృతుల కుటుంబాలకు తోటి స్నేహితులు బాసట

**శ్రీను, రాజేష్ కుటుంబాలకు రూ.70 వేల ఆర్థిక సాయం**

**అండగా నిలిచిన స్నేహితులకు వెల్లువెత్తిన అభినందనలు**

**భవిష్యత్తులో ఎవరికి ఏ కష్టం వచ్చినా అండగా ఉంటామని నిర్ణయం**

**ఇతరులకు ఆదర్శంగా నిలిచిన 2004 - 05 బ్యాచ్ విద్యార్థులు**





ఇబ్రహీంపట్నం, మార్చి 1 ( నగరనిజం ) : ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కేంద్రంలోని ఖానాపూర్ గ్రామానికి చెందిన చేతాళ్ళ శ్రీను అనారోగ్యంతో మృతి చెందగా, ఆగపల్లి గ్రామానికి చెందిన రాజేష్ గుండెపోటుతో మరణించారు. మృతుల కుటుంబాలకు తోటి స్నేహితులు పదవ తరగతి 2004 - 05 బ్యాచ్ విద్యార్థులు, 7 వ తరగతికి చెందిన విద్యార్థులు బాసటగా నిలిచారు. కడు పేదరికంలో పుట్టిన కుటుంబాలను ఎలాగైనా ఆదుకోవాలనే సంకల్పంతో ఒక్కొక్కరూ తమకు తోచిన విధంగా సాయం అందించి అండగా నిలిచారు. అలా ఒక్కొక్కరూ అందించిన సాయాన్ని రూ.70 వేల వరకు పోగు చేశారు. గత వారం రోజుల క్రితం మృతి చెందిన చేతాళ్ళ శ్రీను కుటుంబానికి రూ.50 వేలు, గుండెపోటుతో మరణించిన రాజేష్ కుటుంబానికి రూ.20 వేల రూపాయలను శనివారం కుటుంబ సభ్యులకు అందజేశారు. మొత్తంగా ఇరు కుటుంబాలకు రూ.70 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేసి బాసటగా నిలిచారు. పరిమళించిన మానవత్వం అన్న మాటను 2004 - 05 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు నిజం చేశారు. భవిష్యత్తులో ఇరు కుటుంబాలకు అండగా ఉంటామని భరోసా కల్పించారు. కడు పేదరికంలో పుట్టిన మృతుల కుటుంబాలను మానవతా దృక్పథంతో ఆదుకోవాలని కోరారు. మానవతా దృక్పథంతో మానవతావాదులు బాసటగా నిలవాలన్నారు. మానవ జీవితంలో కులమతాలకు అతీతంగా ఉన్నది కేవలం స్నేహం మాత్రమేనని అన్నారు. జీవితంలో ఎంత ఉన్నత స్థాయికి ఎదిగిన స్నేహాన్ని మాత్రం మరువలేమన్నారు. భవిష్యత్తులో ఎవరికి ఏ కష్టం వచ్చినా ఇలానే అండగా ఉంటామని నిర్ణయం తీసుకున్నారు. అండగా నిలిచిన స్నేహితులను ఖానాపూర్, ఆగపల్లి గ్రామస్థులు అభినందించారు. పట్నం నియోజకవర్గ వ్యాప్తంగా 2004 - 05 బ్యాచ్ పదవ తరగతి విద్యార్థులకు ప్రశంసలు వెల్లువెత్తాయి. ఇతరులు కూడా 2004 - 05 బ్యాచ్ విద్యార్థులను ఆదర్శంగా తీసుకొని కష్టాల్లో ఉన్న వారికి బాసటగా నిలవాలన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు నౌసు శివ, నరేష్, శ్రీనివాస్, గణేష్, ఆనంద్, వినోద్, ప్రవీణ్, శ్రీకాంత్, శ్రీరామ్, బాలకృష్ణ, జంగయ్య, కిరణ్, తిరుమలేశ్, తదితరులు పాల్గొన్నారు.

# నాగోల్ రాక్ టౌన్ కాలనీలోని టాడ్లర్స్ ప్రీస్కూల్లో ఘనంగా అన్యువల్ డే వేడుకలు










నాగోల్/నగర నిజం : నాగోల్ డివిజన్ పరిధిలోని రాక్ టౌన్ కాలనీ రోడ్ నెంబర్ 1 లో గల టాడ్లర్స్ ప్రీస్కూల్లో డైరెక్టర్లు కళ్యాణ్ చక్రవర్తి మోచర్ల, శిరీష మోచర్ల ఆధ్వర్యంలో శనివారం నాడు అన్యువల్ డే వేడుకలు ఎంతో అంగరంగ వైభవంగా జరిగాయి. ఇందులో భాగంగా విద్యార్థులు తమ నృత్య ప్రదర్శనలతో అందరిని ఆకట్టుకున్నారు. సందడి చేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ కళ్యాణ్ చక్రవర్తి మోచర్ల మాట్లాడుతూ విద్యార్థులు ఉత్సవంగా ఈ అన్వల్ డే వేడుకల్లో పాల్గొన్నారని వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ అన్యువల్ డేయే కాకుండా ప్రతి ఈవెంట్ ను కూడా ఎంతో ఘనంగా నిర్వహిస్తామని అన్నారు. ఇదే ఉత్సాహంతో ప్రతి సంవత్సరం అన్వల్ డే వేడుకలు ఇంతకంటే ఘనంగా నిర్వహిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. అన్యువల్ డే వేడుకల్లో భాగంగా విద్యార్థుల నృత్య ప్రదర్శనలతో పాటు చదువులో ఉత్తమ ప్రతిభ కనబరచిన వారికి బహుమతులు, మెడల్స్, సర్టిఫికెట్లు అందజేశారు. అలాగే వివిధ పోటీలలో గెలిచిన తల్లిదండ్రులకు బహుమతులు అందజేసారని అన్నారు. పిల్లలకు టాడ్లర్స్ ప్రీస్కూల్ చాలా మంచి ఎడ్యుకేషనల్ ప్లాట్ ఫామ్ అని ఇక్కడ ఒక కుటుంబ సభ్యులు లాగా పిల్లలను చక్కగా చూసుకుంటారని, చాలా మంచి మంచి ఆక్టివిటీస్ చేస్తారని విద్యార్థుల తల్లిదండ్రులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ వేడుకల్లో తమ పిల్లలు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారని దానికి స్కూల్ సిబ్బంది అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.




# నాగోల్‌లో మకూన్స్ ప్రీ స్కూల్ ఘనంగా ప్రారంభం







నాగోల్/నగర నిజం : నాగోల్ స్నేహపురి కాలనీలో మకూన్స్ అంతర్జాతీయ ప్రీ స్కూల్‌ను శనివారం డైరెక్టర్ నాగ శ్వేత శ్రీ, కరెస్పాండెంట్ సాయి చందు కలిసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అంతర్జాతీయ ప్రమాణాలతో చిన్నారుల భవిష్యత్తుకు బలమైన పునాది వేయడమే లక్ష్యంగా ఈ స్కూల్‌ను ఏర్పాటు చేశామని తెలిపారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో, ఆడియో-విజువల్ ప్రణాళికతో చదువు, ఆటపాటల సమ్మేళనంతో పిల్లల అభ్యాసాన్ని మరింత ఆకర్షణీయంగా మార్చనున్నట్టు వివరించారు. స్కూల్లో ప్లే గ్రూప్, జూనియర్ కెజి, సీనియర్ కెజి తరగతులతో పాటు డే కేర్ సేవలు అందుబాటులో ఉంటాయని, అదనంగా 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు విద్యాబోధన అందించనున్నట్టు పేర్కొన్నారు. మకూన్స్ సంస్థ గత 10 సంవత్సరాలుగా 4 దేశాల్లో 350కి పైగా స్కూల్స్‌ను విజయవంతంగా నడిపిస్తూ, ఉత్తమ విద్యకు మార్గదర్శకంగా నిలుస్తోందని తెలిపారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో స్థానిక కాలనీవాసులు, విద్యార్థుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

